
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 33.0
కనిష్ఠం 22.4
ANDHRAJYOTHY
నల్లగొండ
5
బుధవారం 9 జూలై 2025



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	531.90 (171.8788)	1,14,146	4,590
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.65 (3.60)	68.78	68.78
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	153.738 (19.5)	నిల్	7,000

చికెన్ ధరలు	లైవ్ : రూ.125	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.210



ఆయకట్టులో ఆశలు!

» తెరుచుకున్న శ్రీశైలం గేట్లు » నాగార్జునసాగర్‌కు వరదతాకిడి
» ఇదే వరద 10 రోజులు కొనసాగితే నిండనున్న సాగర్
» ఈనెల 15తర్వాత కాల్వలకు నీటి విడుదల చేసే అవకాశం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎగువన ఉన్న శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మంగళవారం నాలుగు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేయడంతో సాగర్‌కు వరద జలాల రాక పెరిగింది.
- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

కృష్ణానది బేసిన్‌లో ఎగువన ఉన్న ప్రాజెక్టులన్నీ నీటితో నిండు కుండల్లా మారగా, దిగువ కు వరద వస్తోంది. మరో 10 పాటు ఇదే స్థాయిలో వరద కొనసాగే అవకాశాలు ఉండడంతో సాగర్ జలాశయం నిండ డం అవకాశం ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈనెల 15తర్వాత ఎప్పుడైనా సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలతో పాటు, ఏఎమ్మార్పీ కాల్వలకు నీటిని విడుదల చేసేందుకు ఇరిగేషన్ అధికారు లు సన్నద్ధమవుతున్నారు. గత ఏడాది జూలై 29నుంచి సాగర్‌కు వరద రాక ప్రా రంభం కాగా, ఈ ఏడాది జూన్ 30నుంచే వరద వస్తోంది. గత ఏడాది ఆగస్టు 2వ తేదీన సాగర్ నుంచి కాల్వలకు నీటిని విడుదల చేస్తే ఈ ఏడాది సుమారు 15రోజుల ముందే నీటిని విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

శ్రీశైలం నుంచి భారీగా వస్తున్న వరద

కృష్ణానదిపై నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరడంతో మంగళవారం నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల ప్రారంభించారు. అదే విధంగా జూన్ 30 నుంచి శ్రీశైలం రెండు జలవిద్యుత్ కేంద్రాల నుంచి విద్యుదుత్పాదన కొనసాగిస్తూ దిగువకు సుమారు 58వేల క్యూసెక్కుల మేర దిగువకు నీటిని విడుదలచేస్తున్నారు. తాజాగా, గేట్లు ఎత్తడంతో మరో లక్ష క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. గేట్లు, జలవిద్యుత్ ద్వారా మొత్తం 1.70లక్షల క్యూసెక్కుల మేర నీరు బుధవారం ఉదయానికి నాగార్జునసాగర్‌కు చేరనుంది. ఇదే వరద ఇదే తరహాలో 10రోజులపాటు కొనసాగితే నాగార్జునసాగర్ డ్యామ్ నిండుతుంది. సాగర్‌లో జలవిద్యుత్‌తో పాటు, కాల్వలకు నీటివిడుదల చేయడమేగాక ఈనెల 20లోపు గేట్లు తెరిచే అవకాశం ఉందని ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు.

నిండుకుండల్లా ఎగువ ప్రాజెక్టులు

కృష్ణానది బేసిన్‌లో ఎగువన ప్రాజెక్టులన్నీ గరిష్ఠ నీటిమట్టానికి చేరాయి. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరడంతో జలవిద్యుత్, గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా, 91.08టీఎంసీల నీరు ఉంది. ఈ రిజర్వాయర్‌కు 1.08లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.15లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది. నారాయణపూర్ జలాశయం పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 37.64 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 31.05 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఈ జలాశయానికి 1.14లక్షల క్యూసెక్కుల వరద...

- మిగతా 8వ పేజీలో...

ఈనెల 15 తర్వాత కాల్వలకు నీరు

నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు ప్రస్తుతం 531.90 అడుగుల నీటి నిల్వ ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.045 టీఎంసీలకు, 171.878 టీఎంసీల నీరు ఉంది. సాగర్ జలాశయానికి మంగళవారం సాయంత్రానికి 1.14లక్షల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా నమోదవగా, బుధవారం ఉదయానికి అది 1.70 లక్షలకు చేరుతుందని ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఎగువన ప్రాజెక్టులన్నీ నిండి ఉండడంతో ఇదేతరహా వరద మరో 10 రోజుల వరకు కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో వరద వస్తే 10రోజుల్లో డ్యామ్ నిండుతుందని చెబుతున్నారు. ఇదే తరహాలో వరద వస్తే ఈనెల 15 తర్వాత కుడి, ఎడమ కాల్వ లకు నీటి విడుదల చేస్తారని, ఆతర్వాత 20లోపు గేట్లు కూడా ఎత్తే అవకాశం ఉందని డ్యాం అధికారులు పేర్కొంటున్నారు.

ప్రాజెక్టు	పూర్తిస్థాయి నీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుత నీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిస్థాయి నిల్వసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ సామర్థ్యం (టీఎంసీల్లో)	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	అవుట్‌ఫ్లో
ఆల్మట్టి	1,705	1,697.05	129.72	91.08	1,08,286	1,15,670
నారాయణపూర్	1,615	1,610.07	37.64	31.05	1,14,972	1,17,245
జూరాల	1,045	1,041.60	9.66	7.61	125,000	1,26,844
శ్రీశైలం	885	882.00	215.81	198.81	1,86,079	1,72,511
నాగార్జునసాగర్	590	532	312.05	171.88	1,14,146	4,590

చెర్వుగట్టు అభివృద్ధికి
మాస్టర్ ప్లాన్

» అభివృద్ధి ప్రణాళిక రూపొందించేందుకు సన్నాహాలు
» వారం క్రితం దేవస్థానాన్ని సందర్శించిన అధికారులు
» ఇప్పటికే ఉన్నత స్థాయి సమీక్ష » మారనున్న చెర్వుగట్టు ఆలయ రూపురేఖలు



నార్కట్‌పల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థాన అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఇటీవల దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ చెరువుగట్టును సందర్శించి సమీక్ష నిర్వహించారు. ఆగమ, వాస్తు సిద్ధాంతాలను అనుసరిస్తూ ఆధ్యాత్మిక ఉట్టిపడేలా చెర్వుగట్టును అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ఆమె ప్రకటించారు. చెర్వుగట్టు అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం శుభపరిణామమని భక్తులు పేర్కొంటున్నారు. అయితే మాస్టర్ ప్లాన్ అమలుచేస్తే ప్రధాన సమస్యలన్నీ పరిష్కారానికి నోచుకోవడంతోపాటు, రహదారులు, వసతి, తదితర సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

అదేవిధంగా ప్రస్తుతం సహాయ కమిషనర్ కేడర్‌లో కొనసాగుతున్న చెర్వుగట్టు డిప్యూటీ కమిషనర్ కేడర్‌కు అప్‌గ్రేడ్ అవుతుంది. దీంతో సిబ్బంది పెరగడంతోపాటు, పాలనా వ్యవహారాల్లో కొన్ని నిర్ణయాలను డీసీ కేడర్‌లో తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

7

హౌసింగ్ బోర్డు ప్లాట్లు హాట్ కేక్

చదరపు గజం గరిష్ఠంగా రూ.28,500కు కొనుగోలు



వేలం నిర్వహిస్తున్న హౌజింగ్‌బోర్డు అధికారులు

నల్లగొండ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణం దేవరకొండ రోడ్డు హౌసింగ్‌బోర్డు కాలనీలోని హెచ్ఐజీ, ఎంఐజీ ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. మంగళవారం నల్లగొండలో నిర్వహించిన వేలంలో 21 ప్లాట్లను పలువురు కొనుగోలు చేశారు. ఈ విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు సుమారు రూ.8,97,48,600 మేర ఆదాయం లభించింది. వీటిలో పలు ప్లాట్లను ప్రభుత్వం నిర్ణయించిన ఆఫ్ సెట్ ధరకు మించి కొనుగోలు చేశారు. హెచ్ఐజీ(220 చదరపు గజాలకు పైబడి), ఎంఐజీకి (220 చదరపు గజాల లోపు) చెందిన 27 ప్లాట్ల విక్రయానికి హౌసింగ్ బోర్డు ఇటీవల నోటిఫికేషన్ జారీచేసింది. అందులో భాగంగా నిర్వహించిన వేలంలో అధిక సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు. చదరపు గజానికి హెచ్ఐజీ ప్లాట్‌కు రూ.15వేలు, ఎంఐజీకి రూ.13వేలు ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించారు. వేలంలో హెచ్ఐజీ ప్లాట్‌ను చదరపు గజం గరిష్ఠంగా రూ.28,500 ధరకు కొనుగోలు చేశారు. మరో రెండు హెచ్ఐజీ ప్లాట్లను కూడా రూ.25,500, రూ.24,000లకు వేలంలో కొనుగోలు చేశారు. ఎంఐజీ ప్లాట్లకు 220 చదరపు గజాలకు గరిష్ఠంగా రూ.23,500వరకు ధర పలికింది. కొనుగోలు చేసిన ప్లాట్లను కనీస ధరకు మించి చెల్లించి కొనుగోలు చేశారు. మొత్తంగా 4,660 చదరపు గజాల విస్తీర్ణంలోని వివిధ రకాల ప్లాట్లను విక్రయించగా, సగటున ఒక్కో చదరపు గజం స్థలానికి రూ.19,069 ధర పలికింది.

ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా రవీందర్‌రావు



నల్లగొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఎం.రవీందర్‌రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రిజిస్ట్రార్ పని చేస్తున్న ఎస్. ప్రకాష్ వ్యక్తిగత పనుల నిమిత్తం ఈ నెలాఖరు వరకు సెలవులు పెట్టారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ ఉన్న ఎం.రవీందర్‌రావుకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన నల్లగొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న స్లాట్ బుకింగ్ విధానం, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లను పరిశీలించారు.

అన్ని వర్గాల నిరసన ఢిల్లీని తాకాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజలు సార్వత్రిక సమ్మెలో పాల్గొని ఢిల్లీని తాకేలా నిరసన కార్యక్రమం నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తూ రాజ్యాంగం రద్దుకు యత్నిస్తోందన్నారు. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొడుతూ నియంతృత్వ పాలన సాగిస్తోందన్నారు. వ్యవసాయ చట్టాలు తెచ్చి ప్రైవేట్‌పరం చేయాలని యత్నించగా రైతులు ఏడాదిపాటు వీరోచిత ఉద్యమం సాగించడంతో కేంద్రం కొంత మేర వెనక్కితగ్గిందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను రుద్ది వారి హక్కులను కేంద్రం హరిస్తోందన్నారు. 8 గంటల పనివిధానం స్థానంలో 10 గంటల పని విధానం అమలు చేసి కార్పొరేట్ల సేవలో తరించేందుకు కేంద్రం తహతహలాడుతోందని విమర్శించారు. ప్రధాని మోదీ జూనియర్ ట్రంప్‌లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోదీ విధానాలను వ్యతిరేకిస్తూ సమ్మెలో పాల్గొంటున్నట్టు ప్రకటించినా, 10 గంటల పనిదినాలను అమలుపరిచేందుకు సిద్ధంకావడం ద్వంద్వనీతికి నిదర్శమన్నారు. అన్ని వర్గాల ప్రజలు బుధవారం జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేయాలన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రాంమూర్తి, భావాండ్ల పాండు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గౌరవం

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నాంపల్లి ఆస్పత్రిలో మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాంపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేసే అధికారికి సమాజంలో గౌరవం లభిస్తుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధానంపై ప్రభుత్వ ఆస్పత్రిలో అవగాహన కల్పిస్తుండడంతో ఈ కార్యక్రమానికి మహిళలు, వారికి తోడుగా భర్తలు హాజరుకావడంతో అదే సమయంలో అక్కడికి వచ్చిన కలెక్టర్ మండల వైద్యాధికారి డాక్టర్ భవానిని అభినందించారు. ఇదేవిధంగా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. కొద్దిసేపు ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు బోధన చేశారు. పాఠశాలలో మరుగుదొడ్ల సమస్య ఉందని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, మండల అధికారులు నివేదిక అందజేయాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీచేసి భూభారతిలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 14లోపు పరిష్కరించాలని తహసీల్దార్‌కి సూచించారు. ఆమె వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ దేవా సింగ్, ఎంపీడీవో రామకృష్ణ శర్మ, కస్తూర్బా ప్రిన్సిపాల్ లలిత, వాణి, ఎంపీవో ఝాన్సీ, ఆర్ఐ విజయ, తదితరులు ఉన్నారు.

అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు

నల్లగొండ (కలెక్టరేట్), జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు ఎరువులు విక్రయించినా, ఇతర ఎరువులతో లింకు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో యూరియా సహా అన్ని ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అన్ని మండలాల్లో ప్రతీ రోజు 9,000 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి కొరతలేదని స్పష్టం చేశారు. ఆగస్టు నెలకు అవసరమైన బఫర్ ఎరువులను ఈ నెల 15 నుంచే సిద్ధంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎరువుల డీలర్లు ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయిస్తే ఊరుకునేదిలేనది హెచ్చరించారు.

సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టనున్న సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీన 10 కార్మిక సంఘాలు, 17 డిమాండ్లతో చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మికులు, రైతులపై దాడిని తీవ్రతరం చేసిందన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చి పెట్టుబడీదారులకు కొమ్ము కాస్తూ తీవ్ర కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జిల్లాలో పార్టీ గ్రామ, మండల మహాసభలు విజయవంతంగా పూర్తయ్యాయని, ఈనెల 15న దేవరకొండలో జిల్లా మహాసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లో ప్రజా ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సీపీఐ పలు దఫాలు పోరాటాలు చేసిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అధిక స్థానాల్లో గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడింగి శ్రవణ్‌కుమార్, నాయకులు పబ్బు వీరస్వామి, ఆర్.అంజాచారి, బొడ్డుపల్లి వెంకట రమణ, బంటు వెంకటేశ్వర్లు, బొల్గురి నరసింహ, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు

సోలిపురం పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ మెమో జారీ



సోలిపురంలో వీధులను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య

మునుగోడు రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య హెచ్చరించారు. సోమవారం మండలంలోని సోలిపురం గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుధ్య పనులు సక్రమంగా లేవని, సెగ్రిగేషన్ షెడ్డు, డంపింగ్ యార్డు నిర్వహణ సరిగా లేదని . పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామపంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ మెమో జారీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో విజయ్‌భాస్కర్, మండల పంచాయతీ అధికారి స్వరూపారాణి, సోలిపురం గ్రామపంచాయతీ కార్యదర్శి భరత్‌లు ఉన్నారు.

భూములపై పేదలకు
హక్కులు కల్పించాలి

ఎమ్మెల్యే బాలునాయక్




సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్, పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

దేవరకొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట, నేరేడుగొమ్ము, పీఏపల్లి మండలాల్లో దశాబ్దకాలంగా పేదలు సాగు చేసుకుంటున్న భూములపై వారికే హక్కులు కల్పించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి అటవీ, రెవెన్యూశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని పొగిళ్ల, కంభాలపల్లి గ్రామాల రైతులు సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి మానవీయ కోణంలో ఆలోచించి సాగు చేసుకుంటున్న వారికే భూముల పట్టాలు ఇచ్చేందుకు సహకరించాలన్నారు. అటవీశాఖ అధికారులు కొర్రీలుపెట్టి గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి పథకాల్లో అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీవారైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, భూసమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. భూభారతిలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఆర్డీవో రమణారెడ్డి, నాగార్జునసాగర్ డివిజన్ అటవీశాఖ అధికారి సంగీత, డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను
పరిష్కరించాలి


డిండిలో స్థానికుల రాస్తారోకో



డిండిలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న స్థానికులు

డిండి, జూలై 8(ఆంధ్రజ్యోతి): డిండి మండల కేంద్రంలో నెలకొన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై రాజీవ్‌చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు నెలలుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చిరు వ్యాపారులు, జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు, భూ రిజిస్ట్రేషన్ల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చేవారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, రాస్తారోకోతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ ఏఈ సాయి వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో స్థానికులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో గ్రామస్థులు గిరమోని శ్రీను, ఏటి కృష్ణ, గుర్రం సురేష్, బాషిత్, తండ చంద్రయ్య, రషీద్, గొడుగు శ్రీశైలం, అంజి, సాయిగౌడ్, నల్లగంతుల రవి, కటికర్ల కర్నాకర్, రేణయ్య, నీల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరమ్మ పంతులమ్మగా మారి..



నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పంతులమ్మగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మంగళవారం నాంపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించారు. ఓ తరగతి గదిలో కాసేపు ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పాఠశాలలో సమస్యలు ఉన్నాయని ఉపాధ్యాయులు చెప్పడంతో తనకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ మండల అధికారులను ఆదేశించారు.

● ఆంధ్రజ్యోతి, నాంపల్లి

సొంతగూడు ఎలా ఉంది?



యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ హనుమంతరావు మంగళవారం పరిశీలించారు. ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశం చేయాలని లబ్దిదారురాలికి సూచించారు. నిర్ణీత సమయంలో నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ గీత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి, బీబీనగర్

రైతుగా మారి నారు పంచి



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రైతులా మారారు. మంగళవారం నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం కడపర్తి గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో వరినారు పంచారు. మహిళలు నాటు వేస్తున్న క్రమంలో ఆయన ప్రత్యేకంగా వరినారు పంచారు. రైతులాగా బురద పొలంలోదిగి నారు పంచడాన్ని చూసిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

● ఆంధ్రజ్యోతి, నకిరేకల్

విద్యుదాఘాతంతో రైతు మృతి

● యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో ఘటన



నరేశ్‌నాయక్ (ఫైల్)

బీబీనగర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పొలంలో మోటారును ఆన్ చేస్తూ విద్యుదాఘాతానికి గురై ఓ రైతు మృతి చెందాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రావిపహాడ్ తండాలో ఈ సంఘటన జరిగింది. సీఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం భానోతు నరేశ్‌నాయక్ (25) గ్రామ శివారులోని తన సొంత భూమితో పాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఏడాది క్రితం నరేశ్‌నాయక్‌కు వివాహమైంది. మంగళవారం ఉదయం 11గంటల సమయంలో పొలానికి నీళ్లు పెట్టి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి రాకపోవడంతో భార్య రేణుక ఫోన్ చేయగా, సమాధానమివ్వకపోడంతో పొలం వద్దకు వెళ్లింది. అక్కడ బోరు మోటార్ స్టార్టర్ బాక్సు వద్ద కుడికాలుకు విద్యుత్ వైరు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతిచెందినట్లు గుర్తించింది. విగతజీవిగా పడి ఉన్న భర్తను చూసి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బైక్‌లు చోరీ చేస్తున్న దొంగ అరెస్టు



ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

నల్లగొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా నల్లగొండ జిల్లా నల్లగొండ, హాలియా, మిర్యాలగూడ, వాడపల్లి ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమనూరు మండలంలోని బొకమంతలపహాడ్ గ్రామానికి చెందిన కొండేటి సంతోష్ కుమార్ తాగుడు, ఇతర వ్యసనాలకు అలవాటు పడ్డాడు. అతనితో పాటు కూలీ పనులకు వచ్చే మరో మైనర్ బాలుడితో స్నేహం చేసి ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనాలను దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. హాలియాలో దొంగతనం చేసిన ఒక ద్విచక్ర వాహనాన్ని గుంటూరులో విక్రయించిగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేశారు. మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో జిల్లాకేంద్రంలోని పానగల్లు బైపాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా సంతోష్‌కుమార్ మైనర్ బాలుడితో కలిసి బైక్‌పై వెళ్తుండగా అనుమానాస్పదంగా కన్పించడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. వారి నుంచి రూ॥లక్షల విలువైన ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ కె. శివరాంరెడ్డి పర్యవేక్షణలో నల్లగొండ టూటౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాఘవరావు ఆధ్వర్యంలో కేసు చేధించిన నల్లగొండ టూటౌన్ ఎస్ఐ సైదులు, సిబ్బంది రాజు, బాలకోటిలను ఎస్పీ శరత్ చంద్రపవార్ అభినందించారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

మఠంపల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలోని యాదాద్రి టౌన్‌షిప్‌లో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో భిక్షాటన చేస్తూ చేతిలో బాటిల్ పట్టుకొని తిరుగుతుండే వ్యక్తి రెండు రోజుల క్రితం టౌన్‌షిప్‌లోకి వచ్చి వెళ్లాడు. మంగళవారం టౌన్‌షిప్‌లోని కంపచెట్ల ఖాళీ స్థలంలో మృతిచెందిఉండడంతో అటుగా వెళ్లిన కాలనీవాసులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

రైలు పట్టాలు దాటబోయి..

ఆలేరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటబోయిన వృద్ధుడు రైలు కిందపడి వృద్ధుడు మృతిచెందాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పోచమ్మగుడి ప్రాంతానికి చెందిన పాశికంటి లక్ష్మీకాంత్ (75) సాయంత్రం పనినిమిత్తం రైల్వే గేటు ప్రాంతంలోని మెయిన్ రోడ్డుకు వచ్చి తిరిగి ఇంటికి చేరుకునేందుకు రైలు పట్టాలు దాటి వెళ్లేందుకు ప్రయత్నించాడు. ప్రమాదవశాత్తు కాలు పట్టాకు తాకి పట్టాల మధ్య పడిపోయాడు. గమనించి కొందరు అతన్ని తీసేందుకు ప్రయత్నించబోయారు. ఇంతలో అదే రైలు మార్గంలో సికింద్రాబాద్ నుంచి ఖాజీపేట జంక్షన్ వైపు వెళ్తున్న శాతవాహన ఎక్స్‌ప్రెస్ వృద్ధుడిపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. భువనగిరి రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

తిప్పర్తి: రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని రాయినిగూడెం-నల్లగొండ రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సుమారు వయస్సు 25 సంవత్సరాలు కలిగిన యువకుడు కొల్లం నుంచి హైద్రాబాద్‌కు వెళ్తున్న ప్రత్యేక రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు చామఛాయ రంగు కలిగి 5.4 ఎత్తు ఉన్నాడు. మృతదేహంపై నీలిరంగు షర్ట్, నలుపురంగు ప్యాంట్ ఉంది. మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ బి. రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

వలిగొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): బైక్ ఢీకొని బాలుడికి గాయాలయ్యాయి. ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కర్రె గౌతమి, ఆమె కుమారుడు హరిష్‌చంద్ర మండలంలోని పహిల్వాన్‌పురంలో ఉన్న తమ సమీప బంధువు ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వెళ్లడానికి ఈ నెల 5వ తేదీన టేకుల సోమారం గ్రామ బస్‌స్టాప్ వద్ద ఉన్నాడు. ఒక ద్విచక్ర వాహనదారుడు నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ బస్‌స్టాప్‌లో నిలుచున్న హరిష్ చంద్రను ఢీకొట్టాడు. గాయపడిన బాలుడిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారి బంధువు సంజీవ మంగళవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు గ్రామాల ఇసుక పంచాయితీ

● తహసీల్దార్ కార్యాలయం వద్దే రెండు గ్రామాల ట్రాక్టర్ యజమానుల ఘర్షణ ● పోలీస్‌స్టేషన్లలో పరస్పర ఫిర్యాదులు



ధర్మారెడ్డిగూడెం గ్రామంలోని ఇసుక వాగు



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఘర్షణ పడుతున్న ఇసుక ట్రాక్టర్ యజమానులు

యాదగిరిగుట్ట రూరల్, జూలై 8,(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావల్సిన ఇసుక తరలింపు పంచాయితీ యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని ధర్మారెడ్డిగూడెం, మాసాయిపేట గ్రామాల మధ్య చిచ్చుపెడుతోంది. తమ గ్రామానికి రావొద్దని ధర్మారెడ్డిగూడెం, ఎందుకు రావొద్దని మాసాయిపేట గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు వాదించుకున్నారు. మంగళవారం యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఘర్షణకు దిగారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. మండలంలోని ధర్మారెడ్డిగూడెం గ్రామ శివారు ప్రాంతంలో గోదావరి జలాలతో వాగు రావడంతో స్వచ్ఛమైన ఇసుక తరలివచ్చింది. దీంతో ధర్మారెడ్డిగూడెం, మాసాయిపేట గ్రామాల మధ్య పంచాయితీకి ఆజ్యం పోసింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండలంలోని ఏగ్రామంలో ఇసుక ఉన్నా ఇళ్ల నిర్మాణానికి సంబంధిత రెవెన్యూ అధికారులతో ఇసుక తీసుకరావడానికి ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయి. అయినప్పటికీ తమ గ్రామ రెవెన్యూ పరిధిలోనే ఇసుక ఉందని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు తమ ట్రాక్టర్ల ద్వారనే తరలిస్తామని ఇతర గ్రామాలకు చెందిన వారు ఎవరూ రావద్దని అంటున్నారు. మరోవైపు మాసాయిపేట గ్రామానికి చెందిన గ్రామస్థులు తమ ట్రాక్టర్ల ద్వార ఇసుకను ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని అనడంతో ఇరు గ్రామాల మధ్య వివాదం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో ఇసుకకు ధర పలుకుతుండడంతో గ్రామస్థుల మధ్యపోటీ పెరిగింది. రెవెన్యూ అధికారులు , పోలీస్ అధికారులు సర్దిచెప్పినప్పటికీ ససేమిరా అంటున్నారు. మండలంలో ఏ గ్రామంలో ఇసుక ఉన్నా దానిని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు వాడుకోవచ్చునని ఏ గ్రామానికి సొంతం కాదని ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు, పోలీసు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ ఇరు గ్రామాలకు చెందిన ప్రజలు అమీతుమీ తేల్చుకుందామని పట్టుదలతో ఉన్నారు. ఈ సమస్య ఎంతవరకు వెళ్తుందోనని ఇరుగ్రామాల మధ్య ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

ఇసుక తరలింపు అడ్డుకుంటే క్రిమినల్ కేసులు పెడతాం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక తరలించకుండా అడ్డుకుంటే క్రిమినల్ కేసులు పెడుతాం. మండలంలోని ఏగ్రామంలో ఇసుక ఉన్నా అందరూ తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

● గణేష్‌నాయక్, తహసీల్దార్

నెమలి, జింక మాంసం విక్రేత అరెస్ట్



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ అర్బన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): నెమలి, జింక మాంసం విక్రేతను నల్లగొండజిల్లా మిర్యాలగూడ పోలీసులు అరెస్టుచేశారు. డీఎస్పీ రాజశేఖర్‌రాజు మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన నిమ్మల రమేష్ వృత్తిలో భాగంగా కూలి పనులకు వెళ్లడంతోపాటు చేపలు, కుందేళ్లు, అడవి పందుల వేటకు వెళ్లేవాడు. ఈ క్రమంలో ఎక్కువ ఆదాయాన్ని పొందాలనే ఆలోచనతో కొన్ని రోజులుగా అడవి పందులు, నెమళ్లను వేటాడంతోపాటు తనకు పరిచయం ఉన్న రాజు అనే వ్యక్తి నుంచి జింక, దుప్పి మాంసాన్ని కూడా తీసుకొని వచ్చి తన ఇంట్లో విక్రయిస్తున్నాడని ఈ ఏడాది మార్చి 23వ తేదీన పోలీసులకు సమాచారం అందింది. దీంతో వేములపల్లి ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి దాడి చేయగా నిందితుడు రమేష్ పారిపోయాడు. రమేష్‌పై పోలీసులు వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. మంగళవారం నిందితుడు రమేష్‌ను అదుపులోకి తీసుకోగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. రెండు ఎయిర్ రైఫిల్స్, మాంసం కోసేందుకు ఉపయోగించే మూడు కత్తులు, అడవి పందుల వేటకు సంబంధించిన ఐదు వలలు, కుందేళ్ల వేటకు సంబంధించిన 15 ఉచ్చులను స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ. ప్రసాద్, వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

వైద్యం వికటించి గర్భిణి మృతి

● యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో ఘటన

చౌటుప్పల్ రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం వికటించి ఓగర్భిణి మృతిచెందింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఓ గర్భిణి చౌటుప్పల్‌లోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి సోమవారం పురిటినొప్పులతో ఆసుపత్రికి వచ్చింది. ఆపరేషన్ చేసిన అనంతరం బాబు జన్మించాడు. వైద్యం వికటించి, తల్లి పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి పంపించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే తల్లి మృతిచెందిందని తెలిపారు. ఈ విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, ఆసుపత్రి చౌటుప్పల్‌లోని ఆస్పత్రి ఎదుట ఆందోళనకు సిద్ధం కావడంతో మంగళవారం మాట్లాడుతామని ఆస్పత్రి నిర్వాహకులు హామీ ఇచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మృతురాలి బంధువులు, కుటుంబ సభ్యులు ఆసుపత్రి వైద్యులతో చర్చలు జరిపారు. రూ.12లక్షలు చెల్లించడానికి అంగీకరించినట్లు తెలిసింది. దీంతో బాధితులు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదు.

భువనగిరిలో గర్భిణి ఆత్మహత్య



కవిత (ఫైల్)

భువనగిరి టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నాలుగు నెలల గర్భిణి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో మంగళవారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మోత్కూరుకు చెందిన వంగాల బాబు, నీరటి కవిత 2021లో ప్రేమ వివాహం చేసుకున్నారు. కొద్దికాలం తర్వాత వరకట్నం వేధింపులు ప్రారంభమయ్యాయి. ఎంఎస్సీ పూర్తి చేసిన కవిత స్థానిక ప్రైవేట్ కళాశాలలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించేది. భర్త బాబు ఏ పనిని కుదురుగా చేసేవాడు కాదు. ఈ క్రమంలో రెండుసార్లు ఆమెకు అబార్షన్లు అయ్యాయి. దీంతో కొంతకాలం క్రితం ఇద్దరు హైదరాబాద్‌కు వెళ్లారు. బాబు ఓ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగంలో చేరగా, కవిత ఇంటి వద్దే ఉంటున్న క్రమంలో మరోమారు గర్భం దాల్చింది. దీంతో నెల రోజుల క్రితం భువనగిరికి వచ్చి ఓ అద్దె ఇంటిలో ఉంటుండగా బాబు ఉద్యోగం కూడా భువనగిరిలో ఆ బ్యాంకుకు బదిలీ అయింది. ఇరువురి మధ్య వివాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ నేపథ్యంలో బాబు మంగళవారం ఉదయం బ్యాంకుకు వెళ్లి మధ్యాహ్నం తిరిగి ఇంటికి రాగా కవిత తలుపు తీయకపోవడంతో చుట్టుపక్కల వారికి చెప్పాడు. అందరూ కలిసి బలవంతంగా తలుపులు తెరిచారు. అప్పటికే కవిత ఫ్యాన్‌కు ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాబు తన కూతురిని హింసించి బలవంతంగా ఉరివేసి హత్య చేశాడని సునీత తల్లి లక్ష్మి ఆరోపించింది. కట్నం కోసం తరుచూ వేధించడంతో పలుసార్లు డబ్బులు ఇచ్చామని చెప్పింది. కూతురు ఒంటిపై ఉన్న బంగారు నగలు, వెండి పట్టీలను కూడా అమ్ముకున్నాడని ఆరోపించింది. లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ బంగారంతో ప్రజలకు బురిడీ

● అంతర్‌రాష్ట్ర దొంగల అరెస్టు ● నిందితుల నుంచి రూ.2.25 లక్షల నగదు స్వాధీనం

నిడమనూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): తక్కువ ధరకు అసలైన బంగారం ఇస్తామంటూ అమాయకులను మోసం చేస్తూ నకిలీ బంగారం అంటగట్టి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న అంతర్‌రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. హాలియా సీఐ సతీష్‌రెడ్డి, నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని ఒంగోలు జిల్లా చీమకుర్తి మండలం మర్రిచెట్టుపాలెం గ్రామానికి చెందిన పోలా నందు అలియాస్ ఆనందరావు, ఒంగోలు జిల్లా లింగసముద్రం మండలం జంపరోరిపాలెం గ్రామానికి చెందిన నాగులూరి ప్రకాశం అలియాస్ ప్రసాద్ ముఠాగా ఏర్పడి నల్లగొండ జిల్లాలోని వివిధ గ్రామాల్లో తిరుగుతూ పాములు పడతాము అంటూ ప్రజలను గుర్తిస్తున్నారు. తమ వద్ద అసలైన బంగారం ఉందని, తక్కువ ధరకే ఇస్తామంటూ ప్రజలను నమ్మిస్తూ వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ నకిలీ బంగారం అంటగడుతున్నారు. గతేడాది నల్లగొండ పట్టణంలో పానగల్ వద్ద ఓ వ్యక్తిని ఇదే విధంగా నమ్మించి నకిలీ బంగారం అంటగట్టి డబ్బులతో ఉడాయించారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు నిందితులను అరెస్టు చేసి జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా వారు ఇదే విధంగా ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ క్రమంలో మే నెలలో నిడమనూరు మండలం గుంటుకగూడెం గ్రామంలో ఓ దంపతులను నమ్మించి నకిలీ బంగారం వస్తువులు ఇచ్చి రూ.3.50 లక్షల నగదుతో ఉడాయించారు. తమకు అంటగట్టిన బంగారు వస్తువులు నకిలీవని గుర్తించిన బాధితులు లబోదిబోమంటూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాలతో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు పర్యవేక్షణలో విచారణ ప్రారంభించారు.

ఈ నేపథ్యంలో మంగళవారం మండలంలోని ముకుందాపురం వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా నకిలీ బంగారం అంటగట్టి డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న దొంగల ముఠాగా పోలీసులు గుర్తించారు. నిందితులను అరెస్టు చేసి వారి వద్ద రూ.2.25 లక్షల నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించిన సీఐ సతీష్‌రెడ్డి, ఎస్ఐ ఉప్పు సురేష్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితెందర్, ఎస్ఐ విజయ్‌కుమార్, హెచ్‌సీలు వహీద్‌పాషా, పుష్పగిరి, సిబ్బందిని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ అభినందించారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

నల్లగొండ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల రోజులు పూర్తి కావస్తున్నందున రైతులకు సరిపడా యూరియా, అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులు మండల స్థాయిలో అందుబాటులో ఉంచి ఎమ్మార్పీకే రైతులకు అందించాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ జేడీఏ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీ ప్రకారం యూరియాను రూ.266లకే విక్రయించాల్సి ఉండగా కొందరు డీలర్లు అధిక మొత్తంలో రైతుల నుంచి దోచుకుంటున్నారని ఆరోపించారు. మరి కొన్ని చోట్ల యూరియా బస్తా కావాలంటే అవసరం లేని ఎరువులను రైతులకు బలవంతంగా అంటగడుతున్నారని ఆరోపించారు. రవాణా చార్జీలు ప్రభుత్వం, ఎరువుల కంపెనీలు భరించి రైతులపై భారము పడకుండా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. జిల్లాలో వారం రోజుల నుంచి ప్రైవేట్ ఫర్టిలైజర్స్ డీలర్స్ యూరియా విక్రయించక పోవడంతో రైతులు యూరియా కోసం పడిగాపులు గాసి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు పిండి పాపిరెడ్డి, మాలే వెంకటరెడ్డి, బీజెపి రాష్ట్ర నాయకులు వీరెళ్ళి చంద్రశేఖర్, పిల్లి రామరాజు యాదవ్, మిర్యాల వెంకన్న, మంగళపల్లి కిషన్, బీపంగి జగ్జీవన్, పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో కుంకుమ అభిషేకం



కనగల్, జూలై 8:(ఆంధ్రజ్యోతి) నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజలను జరిపించి చీర సారె ఒడిబియ్యం బోన నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

అప్పుల బాధ తాళలేక యువకుడు..

భువనగిరి రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజీపురంలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుప్పాల రఘు(21) కారును అద్దెకు నడుపుతు జీవనం కొనసాగిస్తున్నాడు. కారును ఓ ప్రైవేట్ బ్యాంకులో రుణం తీసుకుని కొనుగోలు చేశాడు. కాగా ఈ మధ్య కాలంలో కారు అద్దెకు నడవకపోవడంతో తీసుకున్న రుణం వాయిదాల పద్ధతిలో చెల్లించకపోవడంతో మృతుని తండ్రి కుప్పాల వెంకటేశ్ కుమారుడిని మందలించాడు. దీంతో రుణం తీర్చలేక మనస్తాపానికి గురై ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన తండ్రి వెంకటేశ్ రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రూరల్ ఎస్ఐ అనిల్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రి మార్చురికి తరలించారు. రఘు సోదరుడు కుప్పాల ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మొహర్రం జియారత్ వేడుకలు

నల్లగొండ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మొహర్రం పండుగలో భాగంగా నల్లగొండ జిల్లాకేంద్రం శివారు పానగల్లులో మంగళవారం జియారత్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీర్ల కొట్టం వద్ద ముజవర్ మహ్మద్ ననోబర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఉరేగింపు కార్యక్రమం నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. తమ పూర్వీకుల నుండి మొహర్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కొందరు పీర్ల సావడి భూమిని అక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బుర్రి యాదయ్య, సయ్యద్ అయాజ్, మహ్మద్ బషీర్, హఫీజ్, ఎండీ. సలీం, షరీఫ్, షేక్ సమీర్ ఉన్నారు.

నిర్వాసితులందరికీ పరిహారం



భూనిర్వాసితులకు పరిహారం చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలోని ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం, పునరావాసం కల్పిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. పెండ్లిపాకల రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న రత్యతండాకు చెందిన 30మంది భూ నిర్వాసితులకు మంగళవారం నల్లగొండ జిల్లా దేవరకొండ మార్కెట్‌యార్డులో రూ.4.24కోట్ల విలువైన భూపరిహారం చెక్కులను అందజేశారు. డిండి ఎత్తిపోతల, నక్కలగండి, పెండ్లి పాకల రిజర్వాయర్ల కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులందరికీ పరిహారం, పునరావాసం కల్పిస్తామని ఆందోళన చెందవద్దన్నారు. ప్రాజెక్టులను పూర్తిచేసి అన్ని గ్రామాలకు సాగు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం సహాయనిధి, షాదీ ముబారక్ చెక్కుల విషయంలో లబ్ధిదారుల నుంచి ఎవరైనా డబ్బులు అడిగితే ఉపేక్షించేదిలేదని ఎమ్మెల్యే బాలునాయక్ స్పష్టంచేశారు. సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సీఎం సహాయనిధి ఉపశమనం కల్పిస్తుందన్నారు. డబ్బులు అడిగితే లబ్ధిదారులు వెంటనే తనకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ లీలా, పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్‌రెడ్డి, పెండ్లిపాకల ప్రాజెక్టు ఈఈ కేతావత్ నెహ్రూనాయక్, డీఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

12 వరకు ఓపెన్ పరీక్షల ఫీజు గడువు

నల్లగొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల ఫీజును ఈ నెల 12వ తేదీలోగా చెల్లించాలని ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్, కోఆర్డినేటర్ ఎండీ యూసఫోద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో ఆపివేసిన విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు టీసీ, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలని ఇతర వివరాలకు సెల్: 7981098521 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

చెర్వుగట్టు అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



చెర్వుగట్టు కొండపై పరిసరాలను పరిశీలించిన ఉన్నతాధికారులు (ఫైల్)



- మాస్టర్‌ప్లాన్ తయారీ కోసం సన్నాహాలు
- వారం క్రితం దేవస్థానాన్ని సందర్శించిన అధికారులు
- ఇప్పటికే ఉన్నత స్థాయి సమీక్ష
- మారనున్న ఆలయ చెర్వుగట్టు రూపురేఖలు

నార్కట్‌పల్లి,జూలై 8(ఆంధ్రజ్యోతి):నల్లగొండ జిల్లాలో అతిపెద్ద పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న నార్కట్‌పల్లి మండ లంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి మహర్దశ పట్టనుందా?ఏళ్ల తరబడి అరకొర అభివృద్ధి పనులకే పరిమితమైన క్షేత్రాన్ని దీర్ఘకాల ప్రణాళికతో సమూలంగా అభివృద్ధి చేయనున్నారా? భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆగమ శాస్త్రం ప్రకారం దేవస్థాన రూపురేఖలు పూర్తిగా మారనున్నాయా? దేవస్థాన స్థాయిని పెంచి పాలనాపరమైన సంస్కరణలు రానున్నాయని ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంతో అవుననే సమాధానం వస్తోంది. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలను అభివృద్ధిచేయాలని సంకల్పించి ప్రభుత్వం నిర్ణయించిన జాబితాలో చెర్వుగట్టు దేవస్థానం ఉండడం,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విజ్ఞప్తిమేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,కమిషనర్‌స్థాయి కీలకఉన్నతాధి కారులు వారం క్రితం దేవస్థానాన్ని సందర్శించారు. సమీక్ష నిర్వహించి ఆగమ, వాస్తు సిద్ధాంతాలను అనుసరిస్తూ ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ఏవిధంగా అభివృద్ధి పర్చాలనే అంశాలపై లోతుగా చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకారం చెర్వుగట్టు దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించడంపై భక్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఆలస్యంగానైనా చెర్వుగట్టు అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం శుభపరిణామమని భక్తులు భావిస్తున్నారు. చెర్వుగట్టు అభివృద్ధికి రూపొందించే మాస్టర్ ప్లాన్‌తో సమస్యలు తీరనున్నాయి.

మాస్టర్ ప్లాన్ అమలైతే..

మాస్టర్ ప్లాన్ అమలైతే దేవస్థానంలో ఇటు భక్తులు, అటు ఆలయ సిబ్బంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలన్నింటికీ ఒకే విడతలో పరిష్కారం లభించనుంది. ప్రధానంగా పర్వదిలు అమావాస్య, సోమవారం, కార్తీకమాసాల్లో చెర్వుగట్టుకు వచ్చే భక్తుల సంఖ్య విపరీతంగా ఉండనుంది. భవిషత్‌లో ఇది మరింత పెరిగే అవకాశముంది. దీంతో ఘాట్ రోడ్ మీదుగా వాహనాల్లో గుట్టపైకి చేరుకుంటున్న భక్తులతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. గుట్టపైన పార్కింగ్ ప్రదేశం లేకపోగా రెండో ఘాట్‌రోడ్ కూడా లేకపోవడంతో ఒకే దారిన వాహనాలు దిగడం, ఎక్కడం ఫలితంగా ట్రాఫిక్ స్తంభించి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో దేవస్థానానికి తక్షణంగా ఘాట్‌రోడ్‌ను మాస్టర్ ప్లాన్‌లో చేర్చనున్నారు. ఎల్లారెడ్డిగూడెం నుంచి చెర్వుగట్టుకు ఉన్న రహదారిని రెండు లేదా నాలుగు వరుసల రహదారిగా విస్తరించనున్నారు. గుట్టపైనే మరో ప్రధాన దర్శనీయ స్థలం మూడుగుండ్లపైకి ప్రస్తుతం వెళ్లే మెట్ల మార్గాన్ని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నారు. మూడు అంతస్తుల దర్శనం క్యూ కాంప్లెక్స్ రానుంది. రాజగోపురం నుంచి గుట్టపైకి ఉన్న మెట్ల మార్గంపై గాల్వనైజ్‌డ్ షీట్ పై కప్పు వేయనున్నారు. గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. డార్మెటరీలు, కాటేజీలు నిర్మిస్తారు.

పార్కింగ్ స్థలాలు, పోలీస్ ఔట్‌పోస్టును ఏర్పాటు చేయనున్నారు. పారిశుధ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. తాత్కాలికంగా కాకుండా పారిశుధ్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నారు. గోశాల నిర్మాణం, ప్రధాన దారుల ప్రవేశం వద్ద భారీ ఆర్చీలు నిర్మించనున్నారు. కల్యాణకట్ట, ప్రసాదాల షెడ్లను ఆధునీకరించనున్నారు. మాస్టర్ ప్లాన్ కోసమే ప్రస్తుతం గుట్టపై నిర్మాణంలో ఉన్న పనులను నిలిపివేయాలని సూచించారు.

పెరగనున్న దేవస్థాన పదోన్నతి..

మాస్టర్ ప్లాన్‌లో కేవలం దేవస్థాన భౌగోళిక అభివృద్ధితో పాటు స్థాయి పెంపు కూడా ఉండనుంది. ప్రస్తుతం సహాయ కమిషనర్ కేడర్‌లో కొనసాగుతున్న చెర్వుగట్టు మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ముందు డిప్యూటీ కమిషనర్ కేడర్‌కు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిసింది. ఇదే జరిగితే సిబ్బంది కూడా పెరగనున్నారు. దేవస్థాన పాలన వ్యవహారాల్లో కొన్ని నిర్ణయాలను డీసీ కేడర్‌లో తీసుకునే వెసులుబాటు ఉంటుంది. దీంతో సమయం ఆదా అవడంతో పాటు అభివృద్ధి పనులు వేగంగా జరిగే అవకాశముంటుందని ఎండోమెంట్ సిబ్బంది అభిప్రాయపడుతున్నారు.

ఉద్దేశం

చెర్వుగట్టు క్షేత్రాన్ని కూడా ఓ మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి పర్చేందుకు శాఖ ఉన్నతాధికారులు సంకల్పించారు. ప్రస్తుతం ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్యను వచ్చే 30 సంవత్సరాల్లో క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్యను అంచనా వేస్తూ ఆలయ అభివృద్ధి దిక్సూచీలా ఉపయోగపడే ప్రణాళికే మాస్టర్ ప్లాన్. ఉద్దేశం. చెర్వుగట్టు దేవస్థానాన్ని సుమారు రూ.100 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేసేందుకు గతంలో మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆగమ, వాస్తు శాస్త్రం ప్రకారం ఈ నిర్మాణాలను చేపట్టేలా మాస్టర్ ప్లాన్‌లో పొం దుపర్చారు. కొద్దిపాటి మార్పులతో అదే మాస్టర్‌ప్లాన్‌ను అమలుచేస్తారా లేక మారుస్తారో చూడాలి.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

ఎంజీయూ ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంజీయూ ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నల్లగొండ,జూలై 8 (ఆంధ్రజ్యోతి):విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎంజీయూ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం ఎంజీయూ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఎమ్మెస్సీ విద్యార్థులకు పరిశోధన పత్రాలు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి సెమిస్టర్‌లో విద్యార్థులు చేసిన పరిశోధనలు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. 21మంది విద్యార్థులకు పరిశోధన పత్రాలు అందజేశారు. 13మంది విద్యార్థులు చిత్ర రూపకంగా పరిశోధనల పోస్టర్ ప్రజంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ప్రేమ్‌సాగర్, డాక్టర్ తిరుమల, అన్నపూర్ణ, మాదురి, మద్దిలేటి, రూప పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులు బీహార్ రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు



సమావేశంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

సూర్యాపేట అర్బన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు బీహార్ రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చారని, యువతకు 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారన్నారు. పేదలకు సన్నబియ్యం, రైతు బోనస్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు జమ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. బీఆర్ఎస్ నాయకులు జైళ్లకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి, ఫోన్‌ట్యాపింగ్ చేస్తూ దొరికిపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతామన్నారు. కేటీఆర్ భాష అనైతికంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేసి ఫాంహౌస్‌లు నిర్మించుకున్న చరిత్ర బీఆర్ఎస్ నాయకులదన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, నాయకులు డాక్టర్ వూర రాంమూర్తియాదవ్, వెలుగు వెంకన్న, వెంకన్ననాయక్ పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు



అంజనేయస్వామికి హారతి నివేదిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు అంజనేయస్వామికి మంగళవారం నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయస్వామికి ఆలయంలో అర్చకులు వేద మంత్ర పఠనాలతో పంచామృతాభిషేకం చేసిన అర్చకులు తమలపాకులు, సింధూరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాత సేవలతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు, ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను పాంచారాత్రగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్థిని రామలింగేశ్వరస్వామికి ముఖ మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్య రుద్రహోవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాతగుట్ట ఆలయంలో అంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేపట్టారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.12,56, 207ల ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావ్ తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

బీబీనగర్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత అన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గూడూరు శివారులోని బిర్లా ఓపెన్ మైన్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ నిషేద చట్టాలు, పోక్స్ చట్టం, విద్యాహక్కు చట్టం, మాదక ద్రవ్యాల నిషేధ చట్టాల ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ నేరాలు, శిక్షలు, పర్యావరణ పరిరక్షణ చట్టం, న్యాయ సేవా అధికార సంస్థ చట్టం, న్యాయ సహాయం అందుకు కావాల్సిన అర్హతలను వివరించారు. జువైనల్ జస్టీస్ చట్టం, బాలల సంరక్షణ కోసం తమ సంస్థ అందిస్తున్న సేవలను బాల సంరక్షణ సమితి అధ్యక్షురాలు బండారు జయశ్రీ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా

డాక్టర్ జె. సత్యనారాయణ

- మూడు జిల్లాల ఆస్పత్రులకు కొత్త సూపరింటెండెట్లు

భువనగిరి టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జె. సత్యనారాయణ నిమితులయ్యారు. ఉమ్మడి జిల్లాలోని మూడు జిల్లా ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలో పలు బదిలీలు, నియామకాలు చేపడుతూ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ సెక్రటరీ డాక్టర్ క్రిస్టియానా జెడ్ చుంగ్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి జిల్లా ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ జె. వెంకటేశ్వర్లు జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతిపై వెళ్లారు. ఆయన స్థానంలో భువనగిరి జిల్లా ఆసుపత్రి అనిస్తిషియా హెచ్‌వోడీ డాక్టర్ పాండునాయక్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. సూర్యాపేట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రవణ్‌కుమార్ బదిలీపై వస్తున్నారు. నల్లగొండ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా వరంగల్ ఎంజీఎం ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్. మధుబాబు బదిలీపై వస్తున్నారు. సూర్యాపేట జిల్లా ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ కె రాజ్యలక్ష్మీ వికారాబాద్ జిల్లా ఆసుపత్రికి, భువనగిరి జిల్లా ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ పి. మాలతి కొడంగల్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా, అదే ఆసుపత్రికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వి రాజలింగం, జనగామ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్‌గా పదోన్నతి బదిలీపై వెళ్తున్నారు. భువనగిరి జిల్లా ఆసుపత్రి ఈఎన్‌టీ ప్రొఫెసర్ డాక్టర్ టి. శంకర్ ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీ అయ్యారు.

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న దేవాలయ ఉద్యోగులు

యాదగిరిగుట్ట, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా భద్రాచలం ఈవో రమాదేవి,దేవాదాయ, దేవస్థానం సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ దేవాలయాల జేఏసీ చైర్మన్ గజ్వేల్లి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట ఆలయ వైకుంఠ ద్వారం చెంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

తక్షణమే ప్రభుత్వం ఆలయ భూములను రక్షించేందుకు ఆలయ ఉద్యోగులకు ప్రభుత్వం సహకారం అందించాలన్నారు. సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన పురుషోత్తపట్నంలో ఆలయ భూములు రక్షించేందుకు వెళ్లిన దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు గజ్వేల్లి రఘు, ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, పర్యవేక్షకులు ముద్దసాని నరేష్, నటరాజన్ సంఘం నాయకులు ఎరుకల దయానంద్, ఊడెపు సుధాకర్, అన్నపూర్ణ, రత్నదీప, దొమ్మాట సత్తయ్య, బూడిద ఉమేష్, వై. మల్లేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండుగ



పెద్దతండలో సీత్లా భవానికి నైవేద్యం తీసుకెళ్తున్న గిరిజన మహిళలు

తుర్కపల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): సీత్లా పండుగను యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పెద్దతండాలో మంగళవారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గిరిజన యువతులు, మహిళలు, యువకులు సీత్లా భవానికి నైవేద్యం సమర్పించేందుకు డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ గ్రామ పొలిమేరకు తరలివెళ్లారు. సీత్లా భవానికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో వచ్చే పెద్ద పుష్యాల కార్తె మొదటి వారంలో ఈ పండుగను నిర్వహిస్తారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని, తండావాసులు ఆరోగ్యంగా ఉండాలని, పశు సంపద అభివృద్ధి చెం దాలను గిరిజనులు సీత్లా భవానికి మొ క్కుకున్నారు.



చుక్కలు చూపిస్తున్న యూరియా



- బస్తా ధర అమాంతం రూ.500లు పెంచిన వ్యాపారులు
- గగ్గోలు పెడుతున్న రైతులు
- బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వైనం

వానాకాలం సీజన్ ప్రారంభం కాకముందే జిల్లాలో యూరియా కొరత ఏర్పడింది. ఎరువుల వ్యాపారస్తులు యూరియాను బ్లాక్‌మార్కెట్‌కు తరలించడంలో కృత్రిమ కొరతను సృష్టిస్తున్నట్లు రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. జిల్లాలోని నేరేడుచర్ల, కోదాడ లాంటి ప్రాంతాల్లో వ్యాపారస్తులు యూరియాను అమ్మబోమంటూ అధికారిక ప్రకటన చేయడం చర్చనీయంశంగా మారింది. జిల్లాలోని హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి డివిజన్‌ల పరిధిలో సుమారు 1200పైగా ఎరువుల దుకాణాలు ఉన్నాయి. వీటికి తోడు పల్లె ప్రాంతాల్లో విచ్చలవిడిగా ఫర్టిలైజర్ షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి,హుజూర్‌నగర్)

జిల్లాలో సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం బస్తా యూరియాను 260 లకు రైతులకు అందిస్తుండగా ప్రస్తుతంమార్కెట్‌లో యూరియా కొరత పేరుతో బస్తా యూరియను రూ.500లకు అమ్ముతున్నట్లు రైతు సంఘాలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం వానాకాలం ప్రారంభానికి ముందే యూరియాను కొనుగోలు చేసేందుకు రైతులు ముందుకు రావడంతో వ్యాపారస్తులు రైతుల జీవితాలతో చెలగామాడుతున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో యూరియా 5,104 మెట్రిక్‌టన్నులు నిల్వ ఉన్నట్లు అధికారులు లెక్కలప్రకారం పేర్కొంటున్నారు. డీఏపి 1775 మెట్రిక్‌టన్నులు, పోటాషియం 350 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 8891మెట్రిల్ టన్నులు, సింగిల్ సూపర్ ఫాస్పేట్ 876 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.


అందుబాటులో 5104 మెట్రిక్ టన్నుల యూరియా

జిల్లా వ్యాప్తంగా 5104 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్న నేపథ్యంలో ఎరువులదుకాణాలలో రూ.260కు అమ్మాల్సిన బస్తా యూరియాను రూ.500లు ఇస్తేనే యూరియా సరఫరా చేస్తామని రైతులకు వ్యాపారస్తులు చెప్పడం అంతర్యం ఏమిటని రైతు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. సహకార సంఘాలలో బస్తా యూరియా రూ.260కు అమ్ముతుండగా వ్యాపారస్తులు గతంలో రూ.350కు పైగా అమ్మకాలు చేశారు. కానీ ఈ ఖరీఫ్ సీజన్ వచ్చే సరికి యూరియా కొరత పేరుతో రూ.500లకు అమాంతం పెంచడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. నేరేడుచర్ల ప్రాంతంలో ఒక రైతు 50బస్తాల యూరియా కావాలని వెళ్లగా 10 బస్తాల కన్నా ఎక్కువ అమ్మడం లేదని చెప్పడంతో వ్యాపారస్తులకు రైతుకు మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే కోదాడ పట్టణంలో వ్యాపారస్తులు సమావేశం ఏర్పాటు చేసుకుని యూరియా అమ్మబోమని తీర్మానం చేసుకోవడంసంచలనంగామారింది. దీంతో స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారులు వ్యాపారస్తులతో మాట్లాడి యూరియాను సక్రమంగా అందించాలని, షాపులు బంద్ చేయడం లాంటివి చేయవద్దని,యూరియా కొరత రాకుండా అందించాలని అధికారులు కోరడం చకచక జరిగాయి.

సిండికేట్‌గా మారి..

జిల్లాలోని ఎరువుల వ్యాపారులు సిండికేట్‌గా మారి యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి రైతులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు రైతులు, రైతు సంఘాలు విమర్శిస్తున్నారు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని కోదాడ, హుజూర్‌నగర్ డివిజన్‌ల పరిధిలోని అనేక మండలాల్లో ఇప్పటికే రైతులు ఖరీఫ్ సాగుకు సంబంధించి నార్లు పోశారు. ఎడమకాల్వ పరిధిలోని ఆయా డివిజన్‌ల పరిధిలో 2లక్షల 70 వేల ఎకరాలు ఉండగా ప్రతి ఎకరానికి 2 బస్తాల చొప్పున యూరియాను రైతులు చల్లనున్నారు. ఖరీఫ్ ప్రారంభ దశలో ముందుగా డీఏపీతో పాటు నారుమడులకు సంబంధించి నాటు పెరిగేందుకు యూరియాను చల్లుతారు. ఇదే అదునుగా వ్యాపారస్తులు యూరియా ధరలు పెంచడం పట్ల రైతుల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతుంది. ప్రభుత్వం వ్యాగన్ల ద్వారా యూరియాను సత్వరమే సరఫరా చేసి రైతులకు సరిపడా అందించాలని కోరుతున్నారు.

యూరియా కొరత రాకుండా చర్యలు



యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. రైతులకు అవసరమైన యూరియాను ప్రభుత్వం నిర్దేశించిన రూ.260ల ధర ప్రకారం అమ్ముతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే యూరియా అమ్మకాలు చేపట్టాలి. అధిక ధరలకు యూరియాను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం.

- రవీందర్‌నాయక్ ఏడీఏ, హుజూర్‌నగర్

బస్తా యూరియా రూ.500లకు విక్రయించడం సరికాదు..



బస్తాయూరియాను రూ.500లకు అమ్మడం సరియైన విధానం కాదు. ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం యూరియాను అమ్మాలి. వ్యాపారస్తులు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి కొరత సృష్టిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.

- గుండు వెంకటేశ్వర్లు, రైతు హుజూర్‌నగర్

ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 50లక్షలు మంజూరు

కట్టంగూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈదులూరు గ్రామ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరైనట్లు మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు కావడం పట్ల సింగం మల్లయ్య, శేఖర్, మాదవ్ రెడ్డి, సూర్యనారాయణలు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా వెంకన్న

కట్టంగూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన కత్తుల వెంకన్నను కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి మంగళవారం నియామక ఉత్తర్వులు అందజేశారు. ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా పందెనపల్లి గ్రామానికి చెందిన గద్దపాటి యాదయ్యను నియమించారు.

భూ భారతి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి

మర్రిగూడ, జూలై8(ఆంధ్రజ్యోతి): భూ భారతి పిర్యాదుల పరిశీలనపై రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ సూచించారు.. కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు . భూ భారతిలో భాగంగా 1,275 మంది రైతులు భూ సమస్యలపై అర్జీలు చేసుకున్నట్లు చెప్పారు. అర్జీలు పెట్టుకున్న రైతులకు నోటీసులు అందిం చినట్లు ఆ నోటీసులకు రైతులు ఏడు రోజుల్లో సమాధానం తెలపాలన్నారు.. ఆగస్టు 14 వరకు భూ భారతిలో అర్జీలు పెట్టుకున్న రైతులకు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. వీరి వెంట డీటీ చంద్రశేఖర్, ఆర్ఐలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ దవాఖానాల్లో సమస్యలు పరిష్కరించాలి



అధనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందిస్తున్న పాలడుగు ప్రభావతి

నల్లగొండ రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాల్లో నెలకొన్న సమస్యలు పరిష్క రించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక చికిత్స కేంద్రాల్లో సౌకర్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన సర్వే నివేదినను మంగ ళవారం అదనపు కలెక్టర్ శ్రీనివా్ ఎకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గొల్లగూడ ఆసుపత్రిలో గర్భిణులకు చెకప్ కోసం వచ్చినప్పుడు ఓపీ రాయడానికి కనీసం సరైన గది లేదన్నారు. అంతేకాకుండా దంత వై ద్య విభాగంలో డాక్టర్లు అందుబాటులో లేరన్నారు. పట్టణంలోని ప్రాథమిక చికిత్స కేంద్రానికి సొంత భవనం లేదని, అద్దె భవనంతో నడుపుతున్నారని అన్నారు. అన్ని ప్రాథమిక కేంద్రాలు, ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేని యెడల ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, ఆఫీస్ బేరర్స్ కొండ అనురాధ, తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, జంజీరాల ఉమారాణి తదితరులు ఉన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలి

చిట్యాల, జూలై8, (ఆంధ్రజ్యోతి) : చిట్యాల మునిసిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు స్థానిక మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడంతో వీధుల్లో నీరు పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడు కొంతం యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుత్తా సతీష్‌రెడ్డి, గంజి యాదగిరి, గంజి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, బొల్లోజు సాంబమూర్తి, బీంపాక లింగస్వామి, చెరుపల్లి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి



నకిరేకల్‌లో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రైతులు నాణ్యమైన విత్తనాలు సాగు చేసి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. జాతీయ ఆహార భద్రత మిషన్ పోషణ నిర్వహణ పథకం ద్వారా మంగళవారం నకిరేకల్ మూసీ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రైతులకు చిరుధాన్యాల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పంటలు పండించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల రైతులకు సరైనా న్యాయం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజులమాధవరెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజితా శ్రీనివాస్, మండలాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

అధికారిపై చర్యలు తీసుకోవాలి

నల్లగొండ (కలెక్టరేట్), జూలై 8 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా తన తప్పులను కప్పి పుచ్చుకోవాడానికి కింది స్థాయి ఉద్యోగులను, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలను ఇబ్బందులకు గురిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీ నిర్వాహకుడు ఎం.వెంకన్న కోరారు. ఈ మేరకు కలెక్టర్ ఇలా త్రిపాఠికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీజీహెచ్‌లో ఇటీవల జరిగిన మందుల ఏజెన్సీ ఎంపికతో పాటు, మం దుల కొనుగోళ్లలో గోల్‌మాల్ జరిగిందన్నారు. దీనిపై నెల రోజుల క్రితమే విచారణ పూర్తయినా డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌లో తనకు ఉన్న పలుకుబడితో ఎటువంటి చర్యలు తీసుకోకుండా చూసుకుంటున్నాడని ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేయించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇంకుడు గుంతలతో పెరగనున్న భూగర్భజలాలు

నార్కట్‌పల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని ఏపీవో యాదయ్య అన్నారు. ఉపాధిహామీ పథకం కింద ఇంకుడు గుంత నిర్మాణ పనులను మంగళవారం మండలంలోని ఏపీ లింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభించి వర్షాలు పడితే వరద నీరంతా వృథాగా పోకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లీన్‌హోం-గ్రీన్‌హోం నిర్వహకుడు ఆదిమల్ల మణిరాజు, ఈసీ రాంబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయకట్టులో ఆశలు!

(5వ పేజీ తరువాయి)

వస్తుండగా, 1,17,245 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలకు, ఇప్పటికే 7.61 టీఎంసీలకు నీరు నిల్వ ఉండగా, గేట్ల ద్వారా, విద్యుదుత్పాదన ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు 1,12,864 క్యూసెక్కుల నీరు వస్తుండగా, దిగువకు శ్రీశైలానికి 1,14,069 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. మరోవైపు తుంగభద్ర(సుంకేసుల) నుంచి 62వేల క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తోంది. మొత్తంగా శ్రీశైలానికి 1,86,079 క్యూసెక్కుల నీరు వస్తుండగా, ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలకు, ఇప్పటికే 198.812 టీఎంసీలకు నీరు చేరింది. దీంతో ప్రాజెక్టు నాలుగు క్రస్ట్‌గేట్లను ఎత్తి 1,06,792 క్యూసెక్కుల నీటిని, విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా మరో 65,719 క్యూసెక్కుల నీటిని మొత్తంగా 1,72,511 క్యూసెక్కుల వరదను దిగువ సాగర్‌కు విడుదలచేస్తున్నారు. కృష్ణానది ఎగువ ప్రాజెక్టులన్నీ నీటితో నిండి ఉండడం, సగటున 1.50క్యూసెక్కులకు పైగా అంటే సుమారు 14టీఎంసీలు ప్రతి రోజూ సాగర్‌కు వస్తుండడంతో సాగర్ ప్రాజెక్టు 10 రోజుల్లో నిండుతుందనే ఆశాభావాన్ని ఇరిగేషన్ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

ఆశాజనకంగా వరద వస్తోంది

ప్రస్తుతం శ్రీశైలం నుంచి క్రస్ట్‌గేట్లు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 1.70లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. సాగర్‌కు బుధవారం ఉదయానికి ఈ వరద చేరుతుంది. బేసిన్‌లో పైభాగంలో ఉన్న ప్రాజెక్టులన్నీ దాదాపు నిండడంతో వస్తున్న వరదను వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదే పరిస్థితి మరో 15 రోజుల వరకు కొనసాగుతుందని అంచనా వేస్తున్నాం. కాల్వలకు నీటి విడుదలపై కేఆర్ఎంబీలో నిర్ణయించాల్సి ఉంటుంది. అది పైస్థాయిలో నిర్ణయం జరిగితే, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తాయి. దాని ప్రకారం నీటి విడుదల చేస్తాం. పరిస్థితి ఆశాజనకంగా ఉండడంతో ఈ ఏడాది సకాలంలోనే ఆయకట్టుకు నీరందుతుందని భావిస్తున్నాం.

-మల్లికార్జునరావు, ఇన్‌చార్జి ఎస్ఈ, నాగార్జునసాగర్ డ్యామ్

సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలం



నల్లగొండ ర్యాలీలో పాల్గొన్న ముద్దిరెడ్డిసుధాకర్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు

నల్లగొండ రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి) : ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పట్టణంలోని కతాలగూడెం, భాస్కర్ టాకీస్ తదితర ప్రాంతాల్లో ప్ల కార్డులతో సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు(బుధవారం) చేపట్టిన సార్వత్రిక సమ్మెకు ప్రజాసంఘాల పోరాట కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎండీ సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ ,కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, గాదె నరసింహ, గుండాల నరేష్, ఎస్కే మహబూబ్ అలీ, అద్దంకి నరసింహ, పాక లింగయ్యపాల్గొన్నారు.

డిపో ఎదుట నిరసన

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టీజీఎస్ఆర్‌టీసీ జేఏసీ నల్లగొండ ఆధ్వర్యంలో మంగళవారం డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకు డు కేస్ రెడ్డి మాట్లాడుతూ కార్మికవర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను, 4 లేబర్ కోడ్ లుగా మార్చి పెట్టుబడి దారులకు, కార్పొరేట్ శక్తులకు, యాజమాన్యాలకు అనుకూలంగా మారుస్తూ మోదీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు. ఇటీవల ప్రభుత్వం 8 గంటల పని విధానానికి బదులుగా 10 గంటల పనివిధానం తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నందున దా నిని తిప్పి కొట్టటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. నిరసనలో సైదులు, ఎ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ ఆర్టీసీ డిపో ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

నేటి సమ్మెను జయప్రదం చేయాలి

నార్కట్‌పల్లి : నేటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బ యన్న కోరారు. కేంద్రం తీరుకు నిరసనగా నిర్వహించే ఈ సమ్మెలో ప్రతి కార్మికవర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చెరుకు పెద్దులు, దండురవి, ఆమనగంటి అయిలయ్య, బొల్లెద్దు సైదులు, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

● నాంపల్లి : సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కోరారు. జడ్పీహెచ్ఎస్‌లో సమ్మె విజయవంతం చేయాలని మండల కేంద్రం మధ్యాహ్న భోజన కార్మికులతో కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రమీల, సుజాత, అరుణ, పార్వతమ్మ, వెంకటయ్య సైదులు పాల్గొన్నారు.


● శాలిగౌరారం : సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ వేముల శంకర్ పిలుపునిచ్చారు. సమావేశంలో భవనిర్మాణ కార్మికులు గుండ్లపల్లి వెంకన్న, ఎర్ర రాములు, సుంకరి రాములు, మక్క బుచ్చి రాములు, సిలువేరు జానయ్య, పాల్గొన్నారు.

సమాచారం

రేపు గురుపౌర్ణమి వేడుకలు

చిట్యాలరూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలం వట్టిమర్తిలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మధ్యాహ్న హారతి, భక్తులకు సాయిబాబా ఆశీర్వచనం అందించేలా ఊరేగింపు నిర్వహించనున్నామని తెలిపారు.

శాకంబరి పూజలు



నార్కట్‌పల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసంలో భాగంగా నార్కట్‌పల్లి బస్టాండ్ వెనుక ఉన్న పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శాకాంబరి పూజలు అత్యంత భక్తి శ్రద్ధల జరుగుతున్నాయి. ఆలయ అర్చకుడు నిడిగొండ భగవాన్ శర్మ శాకాంబరి పూజా కార్యక్రమాలు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యాద సునీత, జెరిపోతుల పద్మ, దూదిమెట్ల స్రవంతి, పాల్గొన్నారు.

'ఇందిరా మహిళా శక్తి'పై అవగాహన ఉండాలి



కట్టంగూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం సైదులు

మునుగోడు , జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై మహిళ సంఘంలోని ప్రతిసభ్యురాలు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఏపీఎం మైసేశ్వరరావు అన్నారు. మునుగోడు మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఆ సమాఖ్య ప్రత్యేక సమావేశం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల అమలుతీరుపై అవగాహన కల్పించారు. ఈసమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పంతంగి రాధ, కార్యదర్శి బోయపర్తి యాదమ్మ, కోశాధికారి జయశ్రీ, ఏపీఎం మంజుల, సీసీలు శ్రీనివాస్, పాలకూరి అంజయ్య, శంకరయ్య, మల్లేశ్వరి, వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

●కట్టంగూరు కట్టంగూరులోని రైతు వేదికలో మంగళవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు అయితగోని రూపాన్సీ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అందిస్తున్న గ్రామంలోని మహిళల వరకు చేరేలా చూడాలని సూచించారు. గ్రామాల్లో గ్రామ సంఘాలుఇందిరా మహిళా శక్తి సంబరాలను జరపాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం పస్పరాజు సైదులు, కారింగ్ శంకర్, జిల్లా వెంకన్న, రేణుక, కోశాధికారి రేణుక తదితరులు ఉన్నారు.

టీబీపై అప్రమత్తంగా ఉండాలి



చిట్యాల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డెమో తిరుపతయ్య

చిట్యాల, జూలై8, (ఆంధ్రజ్యోతి) :టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా సామూహిక ప్రసారసాధన అధికారి (డెమో) తిరుపతయ్య కోరారు. మంగళవారం చిట్యాలలో ఆరోగ్య సమాఖ్యలకు నిర్వహించిన టీబీ అవగాహన సదస్సులో మాట్లాడారు. క్షయ వ్యాధి లక్షణాలు కనిపించిన వ్యక్తులను గుర్తించి వారికి కళ్ల పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయాలని కోరారు. క్షయ వ్యాధి బారిన పడినవారు ఆందోళన చెందవద్దని, సరైన చికిత్సతో క్షయవ్యాధి తగ్గుతుందన్నారు. ఇది అంటువ్యాధి కాబట్టి వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండాలని, వ్యాధిగ్రస్తులు సమతుల ఆహారం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చిట్యాల మెడికల్ ఆఫీసర్ ఈసం వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో నర్సింగరావు, సూపర్‌వైజర్స్ కమలకుమారి, వెంకటరమణమ్మపాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి



శాలిగౌరారంలో భవిత కేంద్రంలో విద్యార్థులతో మాట్లాడుతున్న సీతారామారావు

మునుగోడు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నిర్దేశించిన ప్రకారం వివిధ పాఠశాలలు, గురుకులాల్లో మెనూ ప్రకారం బోజనాలను వడ్డించాలనిడీపీవో, మండల ప్రత్యేకాధికారి వెంకయ్య అన్నారు. మంగళవారం స్థానిక మహాత్మా జ్యోతిబా పూలే (ఎంజేపీ) బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. మ. ధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా.. వంటశాల, భోజనాల గదులు పరిశుభ్రంగా ఉంటుచుతున్నారా లేదా అనే విషయాలను విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. ఆయ న వెంట ఎంపీడీవో విజయ్‌భాస్కర్, ఎంపీవో స్వరూపరాణి, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి ఉన్నారు.

విద్యార్థుల కనీస వసతుల కల్పనకు కృషి

శాలిగౌరారం : విద్యార్థులకు కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సీతారామరావు అన్నారు. మండలంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను, శాలిగౌరారం జడ్పీ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలని అన్నారు. తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంఈవో మందుల సైదులు, విద్యుత్ ఏఈ శ్రీధర్, ఏపీవో జంగమ్మ, కేజీబీవీ ఎస్‌వో నాగరాణి, జడ్పీ స్కూల్ హెచ్ఎం కోట మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత



సామగ్రిని అందజేస్తున్న క్లబ్ బాధ్యులు

చిట్యాలరూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వనిపాకలకు చెందిన కర్నాటి రామనర్సింహారెడ్డి ఇటీవల మృతిచెందగా ఆయన జ్ఞాపకార్థం మంగళవారం చిట్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు క్రీడాసామగ్రిని అందజేశారు అధ్యక్షకార్యదర్శులు జనగాం రవీందర్‌గౌడ్, రేగులగడ్డ నర్సింహగౌడ్, నర్రా మోహన్‌రెడ్డి, శ్రీకాంత్, సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారి చికిత్సకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సాయం

కట్టంగూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన ఈసం మహేష్, ప్రత్యూష కుమారుడు కృత్విక్ అనారోగ్యంతో బాధపడుతూ బంజరాహిల్స్ రెయిన్‌బో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న మహేష్ ప్రత్యూష దంపతులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి తమగోడు వినిపించారు. ఎమ్మెల్యే స్పందించి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3లక్షలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చెరుకు యాదగిరి, చింత వెంకటనర్సయ్య ఉన్నారు.

ఆర్థిక సాయం

మునుగోడు రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బోయపర్తి బాలయ్య అనారోగ్యానికి గురై ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెదిరె పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరె విజేందర్ రెడ్డి , బాలయ్య భౌతికయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి పగాడ సానుభూతి తెలియజేశారు . అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

కనగల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అర్హులైన యువతీయువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ పద్మ కోరారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా మంగళవారం కనగల్ మోడల్ స్కూల్‌లో బీఎల్వోలకు ఒకరోజు శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ 18ఏళ్ల నిండిన యువతీయువకులను ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు.ముందుగా బీఎల్వోలకు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో విఘ్నేష్‌రెడ్డి, ఆర్ఐలు సునీత, యాదగిరి. లతీఫ్ పాల్గొన్నారు.

● కట్టంగూరు : కట్టంగూరులోని ఎంపీడీవో కార్యక్రమంలో జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులకు, సూపర్‌వైజర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కుమార్‌రెడ్డి, ఏఈఆర్‌వో వెంకటేశ్వర్‌రావు, మాస్టర్ ట్రైనర్లు, బూత్ స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

దివంగత సీఎం వైఎస్‌ఆర్ పేదల పక్షపాతి



వైఎస్‌ఆర్ ఫ్లెక్సీకి పూలమాల వేస్తున్న గుమ్మల మెహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. వైఎస్‌ఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఖయ్యూం బేగ్, అల్లి సుభాష్ యాదవ్, జూలకంటి శ్రీనివాస్, బొజ్జ శంకర్, కత్తుల కోటి, వజ్జ రమేష్ యాదవ్, నాగేశ్వరరావు, ఇంతియాజ్, గంగుల సైదులు, పిల్లి రమేష్ యాదవ్, కిన్నెర అంజి, పిల్లి యాదగిరి యాదవ్, పెండెం రత్నమాల పాండు పాల్గొన్నారు.

● కనగల్ : మండలకేంద్రంలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వైఎస్ ఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చే యాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, రాజారెడ్డి గోలి నర్సిరెడ్డి, నర్సింగ్ మురళిగౌడ్, హఫీజుద్దీన్ వెంకన్నగౌడ్, వెంకటేశ్వర్‌రావ్, నాగరాజు, పోచమళ్ల లింగయ్యగౌడ్, ముత్తయ్య, యాదయ్య, సుదీర్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీను, కారింగ్ సతీష్, న్నారు.

● చిట్యాల : మండలకేంద్రంలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు పోకల దేవదాస్, జడల చిన మల్లయ్య, కృష్ణ, ఇమ్మడి వెంకన్న పాల్గొన్నారు.

● మునుగోడు : మునుగోడులో అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పలువురికి పంచారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్యయాదవ్, పార్టీ మండల, పట్టణ కమిటీల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఆరెళ్ల సైదులు, నాయకులు మిర్యాల వెంకన్న, పందుల భాస్కర్, యాదయ్య పాల్గొన్నారు.

టై, బెల్ట్‌ల పంపిణీ



కట్టంగూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎరసానిగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం టై, బెల్ట్‌లను అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పులకరం నాగరాజు, ఉట్కూరి చిరంజీవి, శేఖర్, ఉపాధ్యాయులు యాదగిరి, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయ హుండీ లెక్కింపు రేపు

కనగల్, జూలై 8, (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపును గురువారం నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈఓ అంబటి నాగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని సూ చించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
బుధవారం 9 జూలై 2025



గరిష్ఠం 33.0
కనిష్ఠం 22.4

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	531.90 (171.8788)	1,14,146	4,590
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.65 (3.60)	68.78	68.78
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	153.738 (19.5)	నిల్	7,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.125 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.210



ఆయకట్టులో ఆశేలు!

- తెరుచుకున్న శ్రీశైలం గేట్లు
- నాగార్జునసాగర్‌కు వరదతాకిడి
- ఇదే వరద 10 రోజులు కొనసాగితే నిండనున్న సాగర్
- ఈనెల 15తర్వాత కాల్వలకు నీటి విడుదల చేసే అవకాశం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎగువన ఉన్న శ్రీశైలం రిజర్వాయర్ నుంచి మంగళవారం నాలుగు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేయడంతో సాగర్‌కు వరద జలాల రాక పెరిగింది.
- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)

కృష్ణానది బేసిన్‌లో ఎగువన ఉన్న ప్రాజెక్టులన్నీ నీటితో నిండుకుండల్లా మారగా, దిగువ కు వరద వస్తోంది. మరో 10 పాటు ఇదే స్థాయిలో వరద కొనసాగే అవకాశాలు ఉండడంతో సాగర్ జలాశయం నిండ డం అవకాశం ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈనెల 15తర్వాత ఎప్పుడైనా సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలతో పాటు, ఏఎమ్మార్పీ కాల్వలకు నీటిని విడుదల చేసేందుకు ఇరిగేష న్ అధికారు లు సన్నద్ధమవుతున్నారు. గత ఏడాది జూలై 29నుంచి సాగర్‌కు వరద రాక ప్రా రంభం కాగా, ఈ ఏడాది జూన్ 30నుంచే వరద వస్తోంది. గత ఏడాది ఆగస్టు 2వ తేదీన సాగర్ నుంచి కాల్వలకు నీటిని విడుదల చేస్తే ఈ ఏడాది సుమారు 15రోజుల ముందే నీటిని విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

శ్రీశైలం నుంచి భారీగా వస్తున్న వరద

కృష్ణానదిపై నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరడంతో మంగళవారం నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల ప్రారంభించారు. అదే విధంగా జూన్ 30 నుంచి శ్రీశైలం రెండు జలవిద్యుత్ కేంద్రాల నుంచి విద్యుదుత్పాదన కొనసాగిస్తూ దిగువకు సుమారు 58వేల క్యూసెక్కుల మేర దిగువకు నీటిని విడుదలచేస్తున్నారు. తాజాగా, గేట్లు ఎత్తడంతో మరో లక్ష క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. గేట్లు, జలవిద్యుత్ ద్వారా మొత్తం 1.70లక్షల క్యూసెక్కుల మేర నీరు బుధవారం ఉదయానికి నాగార్జునసాగర్‌కు చేరనుంది. ఇదే వరద ఇదే తరహాలో 10రోజులపాటు కొనసాగితే నాగార్జునసాగర్ డ్యామ్ నిండుతుంది. సాగర్‌లో జలవిద్యుత్‌తో పాటు, కాల్వలకు నీటివిడుదల చేయడమేగాక ఈనెల 20లోపు గేట్లు తెరిచే అవకాశం ఉందని ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు.

నిండుకుండల్లా ఎగువ ప్రాజెక్టులు

కృష్ణానది బేసిన్‌లో ఎగువన ప్రాజెక్టులన్నీ గరిష్ఠ నీటిమట్టానికి చేరాయి. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరడంతో జలవిద్యుత్, గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా, 91.08టీఎంసీల నీరు ఉంది. ఈ రిజర్వాయర్‌కు 1.08లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.15లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది. నారాయణపూర్ జలాశయం పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 37.64 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 31.05 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఈ జలాశయానికి 1.14లక్షల క్యూసెక్కుల వరద...

- మిగతా 8వ పేజీలో...

ఈనెల 15 తర్వాత కాల్వలకు నీరు

నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు ప్రస్తుతం 531.90 అడుగుల నీటి నిల్వ ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.045 టీఎంసీలకు, 171.878 టీఎంసీల నీరు ఉంది. సాగర్ జలాశయానికి మంగళవారం సాయంత్రానికి 1.14లక్షల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా నమోదవగా, బుధవారం ఉదయానికి అది 1.70 లక్షలకు చేరుతుందని ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఎగువన ప్రాజెక్టులన్నీ నిండి ఉండడంతో ఇదేతరహా వరద మరో 10 రోజుల వరకు కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో వరద వస్తే 10రోజుల్లో డ్యామ్ నిండుతుందని చెబుతున్నారు. ఇదే తరహాలో వరద వస్తే ఈనెల 15 తర్వాత కుడి, ఎడమ కాల్వ లకు నీటి విడుదల చేస్తారని, ఆతర్వాత 20లోపు గేట్లు కూడా ఎత్తే అవకాశం ఉందని డ్యాం అధికారులు పేర్కొంటున్నారు.

ప్రాజెక్టు	పూర్తిస్థాయి నీటిమట్టం (అడుగుల్లో)	ప్రస్తుత నీటిమట్టం (అడుగుల్లో)	పూర్తిస్థాయి నిల్వసామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ సామర్థ్యం (టీఎంసీల్లో)	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	అవుట్‌ఫ్లో
ఆల్మట్టి	1,705	1,697.05	129.72	91.08	1,08,286	1,15,670
నారాయణపూర్	1,615	1,610.07	37.64	31.05	1,14,972	1,17,245
జూరాల	1,045	1,041.60	9.66	7.61	125,000	1,26,844
శ్రీశైలం	885	882.00	215.81	198.81	1,86,079	1,72,511
నాగార్జునసాగర్	590	532	312.05	171.88	1,14,146	4,590

చెర్వుగట్టు అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- అభివృద్ధి ప్రణాళిక రూపొందించేందుకు సన్నాహాలు
- వారం క్రితం దేవస్థానాన్ని సందర్శించిన అధికారులు
- ఇప్పటికే ఉన్నత స్థాయి సమీక్ష
- మారనున్న చెర్వుగట్టు ఆలయ రూపురేఖలు



నార్కట్‌పల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థాన అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. ఇటీవల దేవాదాయ ధర్మాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ చెరువగట్టును సందర్శించి సమీక్ష నిర్వహించారు. ఆగమ, వాస్తు సిద్ధాంతాలను అనుసరిస్తూ ఆధ్యాత్మిక ఉట్టిపడేలా చెర్వుగట్టును అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని ఆమె ప్రకటించారు. చెర్వుగట్టు అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించడం శుభపరిణామమని భక్తులు పేర్కొంటున్నారు. అయితే మాస్టర్ ప్లాన్ అమలుచేస్తే ప్రధాన సమస్యలన్నీ పరిష్కారానికి నోచుకోవడంతోపాటు, రహదారులు, వసతి, తదితర సౌకర్యాలు మెరుగుపడనున్నాయి.

అదేవిధంగా ప్రస్తుతం సహాయ కమిషనర్ కేడర్‌లో కొనసాగుతున్న చెర్వుగట్టు డిప్యూటీ కమిషనర్ కేడర్‌కు అప్‌గ్రేడ్ అవుతుంది. దీంతో సిబ్బంది పెరగడంతోపాటు, పాలనా వ్యవహారాల్లో కొన్ని నిర్ణయాలను డీసీ కేడర్‌లో తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

7

హౌసింగ్ బోర్డు ప్లాట్లు హాట్ కేక్

చదరపు గజం గరిష్ఠంగా రూ.28,500కు కొనుగోలు



వేలం నిర్వహిస్తున్న హౌజింగ్‌బోర్డు అధికారులు

నల్లగొండ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణం దేవరకొండ రోడ్డు హౌసింగ్‌బోర్డు కాలనీలోని హెచ్‌ఐజీ, ఎంఐజి ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. మంగళవారం నల్లగొండలో నిర్వహించిన వేలంలో 21 ప్లాట్లను పలువురు కొనుగోలు చేశారు. ఈ విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు సుమారు రూ.8,97,48,600 మేర ఆదాయం లభించింది. వీటిలో పలు ప్లాట్లను ప్రభుత్వం నిర్ణయించిన ఆఫ్ సెట్ ధరకు మించి కొనుగోలు చేశారు. హెచ్‌ఐజీ(220 చదరపు గజాలకు పైబడి), ఎంఐజీకి (220 చదరపు గజాల లోపు) చెందిన 27 ప్లాట్ల విక్రయానికి హౌసింగ్ బోర్డు ఇటీవల నోటిఫికేషన్ జారీచేసింది. అందులో భాగంగా నిర్వహించిన వేలంలో అధిక సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు. చదరపు గజానికి హెచ్‌ఐజీ ప్లాట్‌కు రూ.15వేలు, ఎంఐజీకి రూ.13వేలు ఆఫ్ సెట్ ధరగా నిర్ధారించారు. వేలంలో హెచ్‌ఐజీ ప్లాట్‌ను చదరపు గజం గరిష్ఠంగా రూ.28,500 ధరకు కొనుగోలు చేశారు. మరో రెండు హెచ్‌ఐజీ ప్లాట్లను కూడా రూ.25,500, రూ.24,000లకు వేలంలో కొనుగోలు చేశారు. ఎంఐజీ ప్లాట్లకు 220 చదరపు గజాలకు గరిష్ఠంగా రూ.23,500వరకు ధర పలికింది. కొనుగోలు చేసిన ప్లాట్లను కనీస ధరకు మించి చెల్లించి కొనుగోలు చేశారు. మొత్తంగా 4,660 చదరపు గజాల విస్తీర్ణంలోని వివిధ రకాల ప్లాట్లను విక్రయించగా, సగటున ఒక్కో చదరపు గజం స్థలానికి రూ.19,069 ధర పలికింది.

ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా రవీందర్‌రావు



నల్లగొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఎం.రవీందర్‌రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రిజిస్ట్రార్ పని చేస్తున్న ఎస్. ప్రకాష్ వ్యక్తిగత పనుల నిమిత్తం ఈ నెలాఖరు వరకు సెలవులు పెట్టారు. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ ఉన్న ఎం.రవీందర్‌రావుకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన నల్లగొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న స్లాట్ బుకింగ్ విధానం, డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లను పరిశీలించారు.

అన్ని వర్గాల నిరసన ఢిల్లీని తాకాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజలు సార్వత్రిక సమ్మెలో పాల్గొని ఢిల్లీని తాకేలా నిరసన కార్యక్రమం నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తూ రాజ్యాంగం రద్దుకు యత్నిస్తోందన్నారు. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొడుతూ నియంతృత్వ పాలన సాగిస్తోందన్నారు. వ్యవసాయ చట్టాలు తెచ్చి ప్రైవేట్‌పరం చేయాలని యత్నించగా రైతులు ఏడాదిపాటు వీరోచిత ఉద్యమం సాగించడంతో కేంద్రం కొంత మేర వెనక్కితగ్గిందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను రుద్ది వారి హక్కులను కేంద్రం హరిస్తోందన్నారు. 8 గంటల పనివిధానం స్థానంలో 10 గంటల పని విధానం అమలు చేసి కార్పొరేట్ల సేవలో తరించేందుకు కేంద్రం తహతహలాడుతోందని విమర్శించారు. ప్రధాని మోదీ జూనియర్ ట్రంప్‌లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోదీ విధానాలను వ్యతిరేకిస్తూ సమ్మెలో పాల్గొంటున్నట్టు ప్రకటించినా, 10 గంటల పనిదినాలను అమలుపరిచేందుకు సిద్ధంకావడం ద్వంద్వనీతికి నిదర్శమన్నారు. అన్ని వర్గాల ప్రజలు బుధవారం జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేయాలన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రాంమూర్తి, భావాండ్ల పాండు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గౌరవం

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నాంపల్లి ఆస్పత్రిలో మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాంపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేసే అధికారికి సమాజంలో గౌరవం లభిస్తుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధానంపై ప్రభుత్వ ఆస్పత్రిలో అవగాహన కల్పిస్తుండడంతో ఈ కార్యక్రమానికి మహిళలు, వారికి తోడుగా భర్తలు హాజరుకావడంతో అదే సమయంలో అక్కడికి వచ్చిన కలెక్టర్ మండల వైద్యాధికారి డాక్టర్ భవానిని అభినందించారు. ఇదేవిధంగా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. కొద్దిసేపు ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు బోధన చేశారు. పాఠశాలలో మరుగుదొడ్ల సమస్య ఉందని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, మండల అధికారులు నివేదిక అందజేయాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీచేసి భూభారతిలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 14లోపు పరిష్కరించాలని తహసీల్దార్‌కి సూచించారు. ఆమె వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ దేవా సింగ్, ఎంపీడీవో రామకృష్ణ శర్మ, కస్తూర్బా ప్రిన్సిపాల్ లలితా, వాణి, ఎంపీవో ఝాన్సీ, ఆర్‌ఐ విజయ, తదితరులు ఉన్నారు.

అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు

నల్లగొండ (కలెక్టరేట్), జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు ఎరువులు విక్రయించినా, ఇతర ఎరువులతో లింకు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో యూరియా సహా అన్ని ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అన్ని మండలాల్లో ప్రతీ రోజు 9,000 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి కొరతలేదని స్పష్టం చేశారు. ఆగస్టు నెలకు అవసరమైన బఫర్ ఎరువులను ఈ నెల 15 నుంచే సిద్ధంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎరువుల డీలర్లు ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయిస్తే ఊరుకునేదిలేనది హెచ్చరించారు.

సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టనున్న సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీన 10 కార్మిక సంఘాలు, 17 డిమాండ్లతో చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కేంద్రలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కార్మికులు, రైతులపై దాడిని తీవ్రతరం చేసిందన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చి పెట్టుబడీదారులకు కొమ్ము కాస్తూ తీవ్ర కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జిల్లాలో పార్టీ గ్రామ, మండల మహాసభలు విజయవంతంగా పూర్తయ్యాయని, ఈనెల 15న దేవరకొండలో జిల్లా మహాసభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లో ప్రజా ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సీపీఐ పలు దఫాలు పోరాటాలు చేసిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అధిక స్థానాల్లో గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడింగి శ్రవణ్‌కుమార్, నాయకులు పబ్బు వీరస్వామి, ఆర్.అంజాచారి, బొడ్డుపల్లి వెంకట రమణ, బంటు వెంకటేశ్వర్లు, బొల్లురి నరసింహ, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు

సోలిపురం పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ మెమో జారీ



సోలిపురంలో వీధులను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య

మునుగోడు రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య హెచ్చరించారు. సోమవారం మండలంలోని సోలిపురం గ్రామపంచాయతీలో పారిశుధ్య పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుధ్య పనులు సక్రమంగా లేవని, సెగ్రిగేషన్ షెడ్డు, డంపింగ్ యార్డు నిర్వహణ సరిగా లేదని . పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామపంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ మెమో జారీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో విజయ్‌భాస్కర్, మండల పంచాయతీ అధికారి స్వరూపా రాణి, సోలిపురం గ్రామపంచాయతీ కార్యదర్శి భరత్‌లు ఉన్నారు.

భూములపై పేదలకు హక్కులు కల్పించాలి

ఎమ్మెల్యే బాలునాయక్




సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్, పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

దేవరకొండ, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట, నేరేడుగొమ్ము, పీఏపల్లి మండలాల్లో దశాబ్ద కాలంగా పేదలు సాగు చేసుకుంటున్న భూములపై వారికే హక్కులు కల్పించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి అటవీ, రెవెన్యూశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని పొగిళ్ల, కంభాలపల్లి గ్రామాల రైతులు సాగు చేసుకుంటున్న భూములపై హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి మానవీయ కోణంలో ఆలోచించి సాగు చేసుకుంటున్న వారికే భూముల పట్టాలు ఇచ్చేందుకు సహకరించాలన్నారు. అటవీశాఖ అధికారులు కొర్రీలుపెట్టి గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి పథకాల్లో అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీవారైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, భూసమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. భూభారతిలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఆర్డీవో రమణారెడ్డి, నాగార్జునసాగర్ డివిజన్ అటవీశాఖ అధికారి సంగీత, డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

డిండిలో స్థానికుల రాస్తారోకో



డిండిలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న స్థానికులు

డిండి, జూలై 8(ఆంధ్రజ్యోతి): డిండి మండల కేంద్రంలో నెలకొన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై రాజీవ్‌చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు నెలలుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చిరు వ్యాపారులు, జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు, భూ రిజిస్ట్రేషన్ల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చేవారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, రాస్తారోకోతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ ఏఈ సాయి వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో స్థానికులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో గ్రామస్థులు గిరమోని శ్రీను, ఏటి కృష్ణ, గుర్రం సురేష్, బాషిత్, తండ చంద్రయ్య, రషీద్, గొడుగు శ్రీశైలం, అంజి, సాయిగౌడ్, నల్లగంతుల రవి, కటికర్ల కర్ణాకర్, రేణయ్య, నీల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు ఒత్తిడికి గురికావద్దు

దేవరకొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు ఒత్తిడికి గురికావద్దు అని దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. మంగళవారం కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. విద్యార్థినులు కష్టపడి చదవాన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమాదేవి, సుచరిత పాల్గొన్నారు.

చలో సెక్రటేరియట్‌ను విజయవంతం చేయాలి: ఆప్

మిర్యాలగూడ టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): చలో సెక్రటేరియట్‌ను విజయవంతం చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకుడు కుత్బుద్దీన్ పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. విద్యా కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 10వ తేదీన చేపట్టిన చలో సెక్రటేరియట్‌కుపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు కీర్తి అశోక్, రవీందర్, యూసుఫ్, అంకిత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం



విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్న దాతలు

నిడమనూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని ఎంఈవో లావూరి వెంకన్న అన్నారు. మండలంలోని తుమ్మడం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు గ్రామానికి చెందిన కర్నాటి శేషయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మురళి, శిరీష(అమెరికా) దంపతులు మంగళవారం నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. 547 మార్కులు సాధించిన సాయిరాం ప్రథమ బహుమతి కింద రూ.10 వేలు, 531 మార్కులు సాధించిన గణేష్‌కు ద్వితీయ బహుమతిగా రూ.7,500, 518 మార్కులు సాధించిన నాగవర్ధన్‌రావుకు మూడో బహుమతిగా రూ.5 వేలు అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరరాఘవులు, ఆనంద్, రాంరెడ్డి, మురహరి, కర్నాటి శ్రీధర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెం.282ను వెంటనే రద్దు చేయాలి

వేములపల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కార్మిక లోకానికి నష్టం కలిగిస్తూ కేంద్రం తీసుకొచ్చిన జీవో నెం.282ను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు పాల్వాయి రాంరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం కార్మిక సంఘాలతో కలిసి జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మికులు శ్రమ దోపిడీకి గురికాకుండా ఉండేందుకు సాధించుకున్న 8గంటల పని విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. నేడు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో వివిధ సంఘాలు పాల్గొని మండల కేంద్రంలో నిర్వహించే ర్యాలిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న, ప్రణీత్‌రెడ్డి, వడ్డెగాని సైదులు పాల్గొన్నారు.

● మాడ్గులపల్లి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.282ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం కార్మికులకు పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెం.282ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఎ కార్యక్రమంలో యాదయ్య, రాజు, బాలయ్య, వెంకన్న పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులంతా ఏకం కావాలి

మిర్యాలగూడ టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి):విశ్వబ్రాహ్మణులంతా ఏకం కావాలని సంఘం రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునాచారి పిలుపునిచ్చారు. స్థానికంగా మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శ పదవులకు ఈ నెల 10వ తేదీవరకూ నామినేషన్లు స్వీకరణ, 11న ఉపసంహరణ ఉంటుందన్నారు. ఈ నెల 13న నిపుణుల సమక్షంలో ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సంఘ నాయకులు గడగోజు చంద్రశేఖర్, ఇనుగుర్తి గోవర్ధనాచారి, సిరసనగండ్ల ఈశ్వరాచారి, అనుముల దుర్గాప్రసాద్, పోలోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్, సారా దుకాణాలను మూసివేయించాలి

మిర్యాలగూడ టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): బెల్ట్, సారా దుకాణాలను మూసివేయించాలని కోరుతూ పట్టణంలోని 48వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి, ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతారాంపురం కాలనీవాసులతో కలిసి వార్డు మాజీ కౌన్సిలర్ పందిరి అనిత మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డున ఉన్న కాలనీలో వెలసిన బెల్ట్ షాపులు, సారా దుకాణాలతో స్థానిక ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాగమణి, శోభారాణి, సైదా, వెంకటేష్, శ్యాంసుందర్, నాగరాజు, విజయ్‌కుమార్, మంగమ్మ, కళావతి, వెంకమ్మ, సాధిక్, శ్రీనివాస్, లక్ష్మి, యశోద, వెంకటేశ్వర్లు, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా పాఠశాలలు నిర్వహించొద్దు

మిర్యాలగూడ టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా పాఠశాలలు నిర్వహించొద్దని ఎంఈవో లావూరి బాలు అన్నారు. పట్టణంలోని రెడ్డీకాలనీలో అనుమతి పొందకుండా నిర్వహిస్తున్న ఓ ప్రైవేట్ పాఠశాలకు మంగళవారం తాళం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత పత్రాలు సమర్పించి, విద్యాశాఖ అనుమతి పొందిన అనంతరమే అడ్మిషన్లు తీసుకోవాలన్నారు. విద్యార్థి సంఘాల ఫిర్యాదుతో తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

ఆయకట్టులో ఆశలు!

(5వ పేజీ తరువాయి)

వస్తుండగా, 1,17,245 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలకు, ఇప్పటికే 7.61 టీఎంసీలకు నీరు నిల్వ ఉండగా, గేట్ల ద్వారా, విద్యుదుత్పాదన ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు 1,12,864 క్యూసెక్కుల నీరు వస్తుండగా, దిగువకు శ్రీశైలానికి 1,14,069 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. మరోవైపు తుంగభద్ర(సుంకేసుల) నుంచి 62 వేల క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి వస్తోంది. మొత్తంగా శ్రీశైలానికి 1,86,079 క్యూసెక్కుల నీరు వస్తుండగా, ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలకు, ఇప్పటికే 198.812 టీఎంసీలకు నీరు చేరింది. దీంతో ప్రాజెక్టు నాలుగు క్రస్ట్‌గేట్లను ఎత్తి 1,06,792 క్యూసెక్కుల నీటిని, విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా మరో 65,719 క్యూసెక్కుల నీటిని మొత్తంగా 1,72,511 క్యూసెక్కుల వరదను దిగువ సాగర్‌కు విడుదలచేస్తున్నా రు. కృష్ణానది ఎగువ ప్రాజెక్టులన్నీ నీటితో నిండి ఉండడం, సగటున 1.50క్యూసెక్కులకు పైగా అంటే సుమారు 14టీఎంసీలు ప్రతి రోజూ సాగర్‌కు వస్తుండడంతో సాగర్ ప్రాజెక్టు 10 రోజుల్లో నిండుతుందనే ఆశాభావాన్ని ఇరిగేషన్ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

ఆశాజనకంగా వరద వస్తోంది

ప్రస్తుతం శ్రీశైలం నుంచి క్రస్ట్‌గేట్లు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 1.70లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. సాగర్‌కు బుధవారం ఉదయానికి ఈ వరద చేరుతుంది. బేసిన్‌లో పైభాగంలో ఉన్న ప్రాజెక్టులన్నీ దాదాపు నిండడంతో వస్తున్న వరదను వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదే పరిస్థితి మరో 15 రోజుల వరకు కొనసాగుతుందని అంచనా వేస్తున్నాం. కాల్వలకు నీటి విడుదలపై కేఆర్ఎంబీలో నిర్ణయించాల్సి ఉంటుంది. అది పైస్థాయిలో నిర్ణయం జరిగితే, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తాయి. దాని ప్రకారం నీటి విడుదల చేస్తాం. పరిస్థితి ఆశాజనకంగా ఉండడంతో ఈ ఏడాది సకాలంలోనే ఆయకట్టుకు నీరందుతుందని భావిస్తున్నాం.

మల్లికార్జునరావు, ఇన్‌చార్జి ఎస్ఈ, నాగార్జునసాగర్ డ్యామ్

అర్హులను ఓటర్లుగా నమోదు చేయాలి

● బూత్‌లెవల్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్ల శిక్షణలో సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్



మిర్యాలగూడ శిక్షణలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్

మిర్యాలగూడ, జూలై 8(ఆంధ్రజ్యోతి):అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలని మిర్యాలగూడ సబ్‌కలెక్టర్, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ నారాయణ అమిత్ అన్నారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, బీఎల్ఓ యాప్ తదితర విషయాలపై బూత్‌లెవల్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్లకు జాతీయ స్థాయి శిక్షణలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి జూన్ 1,2025 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. ప్రతి బీఎల్ఓ వారి ప్రాంతంలో వున్న అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదుపై అవగాహన ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో తప్పులు లేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శర్మ, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ గుడిపాటి కోటయ్య, పోలేబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, గోవర్ధన్‌రెడ్డి, సైదిరెడ్డి, ఉస్మాన్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, సూపర్‌వైజర్‌లు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను గుర్తించడంలో బీఎల్‌వోలదే కీలకపాత్ర

డిండి: అర్హులైన ఓటర్లను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించడంలో బీఎల్‌వోలదే కీలకపాత్ర అని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి అన్నారు. డిండి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బూత్‌స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. నూతనంగా ఓటు నమోదు చేసుకునేవారికి ఫామ్ 6, విదేశాల్లో ఉంటూ భారత పౌరసత్వం కలిగినవారికి ఓటు హక్కు కల్పించేందుకు ఫామ్ 6(ఏ) చనిపోయినవారి పేర్లను తొలగించేందుకు ఫామ్ 7, సవరణలకు ఫామ్ 8ను వినియోగించాలని బీఎల్‌వోలకు సూచించారు. ఐదేళ్లుగా గ్రామంలో లేని వారి పేరును ఓటరును జాబితా నుంచి తొలగించాలన్నారు. ఓటర్ల జాబితా కచ్చితత్వంతో కూడుకున్నదై ఉండాలని సూచించారు. బీఎల్‌వో యాప్‌పై అవగాహ న కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంబటి అంజనేయులు, శిక్షకులు కె.శ్రీనివాస్, గోవర్ధన్‌రావు ఉన్నారు.



డిండి శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో రమణారెడ్డి

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్

మిర్యాలగూడ టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. వందరోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం వైద్య, ఆరోగ్యశాఖతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కాలానుగుణమైన మార్పుల కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశమున్నందున నేపథ్యంలో మహిళా సంఘాల సభ్యులు, ఆశవర్కర్లు, వార్డు ఆఫీసర్లు పట్టణంలో పర్యటించాలన్నారు. కాల్వలలో వ్యర్థాలు వేయకుండా, మురుగు నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్, జూలైలో డెంగ్యూ, మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేస రవి పలు అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. సమావేశంలో వైద్యులు జానకిరాములు, పునీత్, అధికారులు జ్ఞానేశ్వరి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారి మృతి

దేవరకొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణానికి చెందిన వ్యాపారరి గౌరు శ్రీను(55) గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శ్రీను మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. శ్రీను మృతిపట్ల దేవరకొండ మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, తడకమళ్ల భిక్షపతి, మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్, వెంకటయ్యగౌడ్, రాంసింగ్, వలసాని వెంకన్న, ఆర్యవైశ్యసంఘం నేతలు సంతాపం తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



పెద్దవూర విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న మండల ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్

పెద్దవూర, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అం దించాలని మండల ప్రత్యేకాధికారి ఎస్.ఎ.రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీ పాఠశాలను ఆయన సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. పాఠశాలను, వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముం దస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈవో తరి రాము తదితరులు ఉన్నారు. అలాగే ఎంపీడీవో ఉమాదేవి పోతునూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్రామ్ నాయక్, ఉపాధ్యాయులు రామ్మూర్తి, మెహజాబి, అంజాద్, అంజూమ్, ధర్మారెడ్డి పాల్గొన్నారు.



దామరచర్లలో భోజనం వడ్డిస్తున్న తహసీల్దార్

● దామరచర్ల : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని తహసీల్దార్ జవహర్‌లాల్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాలాజీనాయక్, కవిత పాల్గొన్నారు.

● మాడ్గులపల్లి : మిర్యాలగూడలో నిర్వహిస్తున్న మాడ్గులపల్లి కేజీబీవీ విద్యాలయాన్నిమండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశా రు. పాఠశాల ఆవరణను, వంట గదిని పరిశీలించి మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటమ్మ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి వైఎస్ఆర్ సేవలు మరువలేనివి



దేవరకొండలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతు సంక్షేమానికి చేసిన సేవలు మరువలేనివని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొనిమంగళవారం ఎమ్మెల్యే నివాసంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం, 108 సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు అని గుర్తుచేశారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, జాన్‌యాదవ్, లోకసాని శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, ఎండీ.యూనుస్, వెంకటేశ్వర్లు, వెంకటేష్‌గౌడ్, రాంసింగ్ పాల్గొన్నారు.

● మిర్యాలగూడ : దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి పాలన భావితరాలకు ఆదర్శం అని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. వైఎస్సార్ 76వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని బంగారుగడ్డలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతుబంధువుగా వైఎస్సార్ పేరుగాంచారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చిరుమర్రి కృష్ణ య్య, నూకల వేణుగోపాల్‌రెడ్డి, చిలుకూరి బాలు, దేశిడి శేఖర్‌రెడ్డి, అజహర్ పాల్గొన్నారు.

● హాలియా : డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుం దూరు వెంకట్‌రెడ్డి వైఎస్సాఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మా ట్లాడుతూ రైతులకు మెట్టమొదటి సారి రుణమాఫీ చేసిన ఘనత, రైతులకి కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, మజహార్ మొయినుద్దీన్, గొర్ల ఈదయ్య, షేక్ అన్వరుద్దీన్, నకిరేకంటి సైదులుమాదిగ, వెంకటయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.



మిర్యాలగూడ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బీఎల్ఆర్

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి



దేవరకొండ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు, విద్యార్థులు

దేవరకొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న రూ.8400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులతో కలిసి దేవరకొండలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగె వెంకటేష్ మాట్లాడుతూ 6 ఏళ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారి అయూబ్‌కు వినతిపత్రం అందజేశారు .కార్యక్రమంలో రాకేష్, శివ, చరణ్, అనిల్, రవి, మంజుల, అశ్విని, కళ్యాణి, ప్రభాస్ పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

డిండి, జూలై 8(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు (బుధవారం) చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలోని మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 39 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. కేంద్ర, కార్మిక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో బూషిపాక లింగమయ్య, జవహర్‌లాల్, అంజి, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, ఇద్దమ్మ, చెన్నమ్మ, బాలమ్మ పాల్గొన్నారు.

● పెద్దవూర: నేడు చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలపై నేడు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రధాని మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో మెజారిటీ ప్రజల హక్కులను కాలరాసే విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు చిరు నాగార్జున, బషీర్, దుబ్బ రామచంద్రయ్య, దోరపల్లి మల్లయ్య, ప్రభాకర్, బొడ్డు మల్లేష్, వెంకటయ్య, పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన ఉండాలి

కొండమల్లేపల్లి, .జూలై 8 (ఆంధ్రజ్యోతి): క్షయ నివారణపై అవగాహన ఉండాలని సీహెచ్‌ఓ సుగుణబాయి అన్నారు. మండలంలోని కొలుముంతలపహడ్, జేత్యతండా, బాపూజీనగర్ గ్రామాల్లో మంగళవారం కొండమల్లేపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీబీ లక్షణాలను వివరించడంతో పాటు పలువురి నుంచి శాంపిళ్లను సేకరించి పరీక్షల నిమిత్తం దేవరకొండ ఏరియా ఆస్పత్రికి పంపించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.తేజస్విని, సునీత, పద్మ, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



టీబీ లక్షణాలను వివరిస్తున్న వైద్య సిబ్బంది

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

నిడమనూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల ఆకాంక్షించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన తమ పాఠశాలకు చెందిన మేఘన, లోకేష్, పల్లవి, కావ్య అనే నలుగురు విద్యార్థులను తల్లిదండ్రులతో కలిసి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, రుద్రాక్షి శేఖర్ పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలి

మిర్యాలగూడ టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖాధికారులు నిర్లక్ష్యం వీడాలని బీసీ యువజన సంఘ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పట్టణంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు. సమావేశంలో సంఘ నాయకులు రమేష్, సతీష్, శేఖర్, మహేందర్, అజయ్, రవి, వెంకట్, ఉపేందర్ పాల్గొన్నార

గోన్యాతండాలో ఘనంగా తీజ్ వేడుకలు



తీజ్ వేడుకల్లో పాల్గొన్న గ్రామస్థులు

అడవిదేవులపల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోన్యాతండాలో తీజ్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లికాని గిరిజన యువతులు బుట్టలో గోధుమ విత్తనాలు చల్లి మొలకలు వచ్చే వరకు నీటిని చల్లుతారు. మొలకెత్తిన బుట్టలను ప్రత్యేక వస్త్రాధారణతో ఆడిపాడి సమీప వాగుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ధీరావత్ మంగ్తా, సోని, హనుమా, కంద్యా పాతులోతు మంగ్తా, స్వామి, మహిళలు పాల్గొన్నారు.